విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — మార్చి 30 వ తేది 1936 సోమవారము — అర్ధ సం॥ చందా రూ ౩

తూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ — [illegible] — సంచిక ౭౨

[illegible]

చుట్టుప్రక్కలలో కంటె ఎక్కువ ధరాలు

సిరిసిల్లతాలూకా రైతుల కష్టములు

[illegible]

[illegible]

ఆదాయము

[illegible]

ఖర్చులు

[illegible]

స్వాతంత్ర్యవిధానము

[illegible]

నిజాంరాష్ట్రమునందలి కొన్ని బావుల ఖుష్కీ భారాలు

౧౧ వ తేదీ జేవుసాధారు

ప్రభుత్వమువారు ఒకదోషములోని ఉదాహరణ ఫత్తాదారుల్నికి రైతులకు సర్వసామాన్య ప్యాకల్ప్యము కలుగునదిగా ఖుష్కీ భారము ప్రసాదింపబడినదని ఎట్లున వ్యవసాయదారులు ఆశచేసుకొన్నా సీమలలో క్రొత్తబావులు త్రవ్వి లాభము పొందవచ్చును. వానిమీదిని ఖుష్కీభారాతప్ప ఎక్కువవేమియు తీసుకొనబడదు. తెలంగాణా జిల్లాలలో బావులు ఏపేట బాగపర్చకయే మరమ్మతు చేయకయే ఉపయోగింపబడవుసు తెలుపవలసిన పనిలేదు. ఆ సంవత్సరము బావులు పాగుపర్చుట, మరమ్మతు చేయుట తప్పనిసరి. ఇట్టి సందర్భములో కొందరు వ్యవసాయకులు క్రొత్తబావులుత్రవ్వి లాభము పొందుచుండ కొందరు రైతులు పూర్వపుబావుల (ఇదివరకుబావులకు గింబబుడి చిన్నబొందలుగ పూడిపోయియున్నవి పూడి తీసి, మరమ్మతుచేసి ప్రతిసంవత్సరము క్రొత్తబావిరూపముకల్పించి ఉపయోగించుకొనలసివచ్చును] నుండి సేద్యము చేసి ఖుష్కీభారా చెల్లించి లాభము పొందకపోవుటకు ఎక్కటికారణము కనబడదు. ఆ సంఖ్యగలబావులు సొంతవారలచే తయారుచేయబడియు కేవలము కొలమానమునకు పాడుకట్టముగలో కలుగడు. ప్రగమనించవలెను. ఖుష్కీ భారాతోపాటు తరీభారా యిచ్చుకొనవలసిరావుటవల్ల ఖుష్కీ భారా అన్యాయము.

సారాంశమేమన పైనచెప్పిన కారణము వలన బావుల క్రింది భూములను సాగుచేయుటలో ఏకష్టములు, వ్యయములు భరించవలెనని చెప్పుచున్నదో వానిపైన శాశ్వతముగా క్రొత్తబావులపైన అనులుఉన్నట్లు ఖుష్కీభారాతప్ప ఏవిధముగాను ఎక్కువభారా తీసుకొనబడరాదు.

అఖరుకు వినయపూర్వకముగా చేయుప్రార్థన యేమనగా —

(అ) సిరిసిల్లతాలూకాలో ఇప్పటిభారాల ననుసరించి తగ్గింపగలరు జిల్లాలోని యితరతాలూకాలయొక్క భారాలకు సమముగా నిర్ణయించబడవలయును. కనివిఎయములో కలిపి జమబందొబస్తు యున్నాయి. సమయములో ప్రత్యేకముగా దృష్టియుంచుకొనుటకు ఒక బందోబస్తుశాఖకు ఆజ్ఞలుగావింపబడవలయును.

[ఇ] ఏటికాలువలక్రింది భూములపైన ఖుష్కీభారాలకు మూడవవంతుభారా నిర్ణయింపబడవలయును.

[ఈ] బావులక్రిందిభూములకు ఇప్పుడున్న ద్వివిధానమును రద్దుచేసి ఖుష్కీభారామాత్రమే నిర్ణయింపబడవలయును.

నాయీ బ్రాహ్మణ సంఘ సఫల ప్రయత్నములు

సుమారొకటి నెలలనుండి నాయీబ్రాహ్మణసంఘమువారు తమ సంఘమునందలి దురాచారముల పోగొట్టుటకై ప్రయత్నించుచుండిరని, ఆ ప్రయత్నము ఫలించినది. వివిధ భాగములనుండి నిశ్చయించెదరు.

కార్యములందు మంగళవాద్యము మద్యపానాదులను ఉపయోగించకుండుటకు తీర్మానించిరి...

ఈ నెల గడచిన నాయీబ్రాహ్మణసంఘమునకు చెందిన మహాశయుడగు శ్రీయుత హైదరాబాదు దివమన్న గారి...

హైదరాబాదు మ్యునిసిపాలిటీ ఇన్స్పెక్టరుగానున్న శ్రీయుత...

ఈ ఉభయసమావేశములందును, తరతరములనుండి వచ్చుచున్న మద్యపానాదులను మానవలెనని తీర్మానించిరి...

ఆ నెల ౨౬వ తారీఖునుండి ఆ గ్రామమునకు... శ్రీయుతులు హైదరాబాదు... ఇన్స్పెక్టరు ఉన్న... తత్వము నేర్చెను.

జూబిలీ

యుగాదు పోయినన మహాశయులును విరుల ప్రకటనలు...

ఇట్లు విధేయుడు.
నాయీబ్రాహ్మణ సంఘము కార్యదర్శి.

అఖిలభారత వర్ణాశ్రమసభలో

హిందూ విశ్వాస పక్షపాతులవారి ప్రతినిధులు

శ్రీ తర్క కవితీర్థ... శ్రీ హంపి విరూపాక్షస్వామివారి... అఖిలభారతవర్షీయ వర్ణాశ్రమసభలో ప్రతినిధులు... సంకెత్తారు... ప్రముఖులు...

హైదరాబాదు ఆయుర్వేద వైద్యసంఘము

ఆయుర్వేద పాఠశాల

హైదరాబాదు ఆయుర్వేద వైద్యసంఘము... ఆయుర్వేద పాఠశాల స్థాపించుటకు ప్రయత్నించుచున్నది...

1 [a] హైదరాబాదు నగరమున ఆయుర్వేద పాఠశాల నేర్పరచబడెను.

[b] అందు ఆయుర్వేదశాస్త్రముతో ఆంగ్ల వైద్యసిద్ధాంతములును నేర్పబడును.

[c] విద్యార్థి కావలెనను...

2. [a] ...అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠము...

[b] ఆయుర్వేదమునందు...

3 [a] ఇతర గ్రామములనుండి వచ్చు విద్యార్థులకు...

[b] ...

4 ఆయుర్వేదశాస్త్రమును బోధించుటకు...

5. విద్యార్థుల కావలసిన...

ఇతర వివరములు ...

కార్యదర్శి

H P. H



ప్రజలు భయము వదలి కావలసినదానిని అధికారులకు తెల్పవలెను

గ్రామ పునర్నిర్మాణ సభలో జిరాయితీ యిన్స్పెక్టరు బోధ

[ఒక విలేకరి]

మొగిలిగిద్ద: ౧౧-౬-౪౫.

ఈగ్రామ మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయులును, గ్రామీణులును కలసి పర్గి తాలూకా తహసీలుదారుగారి అధ్యక్షతను ౧౧-౬-౪౫ తేదీన గ్రామపునర్నిర్మాణమును గురించి బహిరంగసభ జరుగునని పరిసర గ్రామ నివాసులకు తెలియజేసిరి. కార్యక్రమము సాయంసమయము నాలుగు గంటలనుండి ప్రారంభింపబడునని తెలిపిరి. శ్రీ తహసీలుదారుగారు నిర్ణీత సమయమునందు దయచేయనందున ఒక గంట సేపు వేచియుండి ఈలోపల ముఖ్యులనదగు వారలను అల్పాహారవిందుచే సంతృప్తిపరచిరి. అప్పటికిని తహసీలుదారుగారు రానందున, వచ్చినవారలలో శ్రీయుత పృథివిరాజు [జిరాయతు యిన్స్పెక్టరు]గారిని అధ్యక్షపీఠ మలంకరించగలందులకు పోలీసు సబ్ యిన్స్పెక్టరు గారు ప్రతిపాదించ, పాఠశాల ప్రధానోపాధ్యాయులవారు ఆమోదించుచు శ్రీవారిని అధ్యక్షపీఠ మలంకరింపవేడిరి. శ్రీవారు సభాసదుల కరతాళధ్వనులమధ్య అధ్యక్షపీఠము నలంకరించిరి.

తరువాత ఒక మహమ్మదీయ బాలుడు అరబ్బీభాషలో దైవప్రార్థనసల్పెను. అటుపై మహమ్మదీయబాలుడు ఉర్దూ భాషలోను, హిందూ బాలుడు ఆంధ్రమున దేశభక్తిగీతములను పాడిరి. పిమ్మట పర్గిపాఠశాల ప్రధానోపాధ్యాయులవారు "గ్రామ పునర్నిర్మాణమును" గురించి ఉర్దూ భాషలో నుపన్యసించిరి. దానిసారాంశమీ విధముగా నుండెను. "మనము దరిద్రస్థితిలో నున్నారము. గ్రామవాసులలో విద్యాగంధము లేకపోవుటయు, ఐకమత్యము లేకుండుటయు మన యీ దరిద్రమునకు కారణములనవచ్చును. నవీనపద్ధతులవలన వ్యవసాయము చేసిన యెట్టి లాభము కలదో వ్యవసాయదారులకు తెలియదు. ఇటులే చర్మకులు, కోష్టీలు మొదలగువారల స్థితియైయున్నది. మనము బాగుపడు కోరునెడల ప్రతివాడు తమ తీరుబడికాలములో సోమరితనమువీడి రాట్నపరిశ్రమ మున్నగునవి వృద్ధిపరచవలయును. అందుచే మనకుగల ఆర్థికదుస్థితి తొలగి బాగుపడుటయు ఇంతియేగాక మానసికమున కొంతవరకు కలిగించి, మానవుని ఆరోగ్యవంతునిజేసి ఆయుర్వృద్ధికలిగించుమార్గముల నవలంబించవలయును. గృహపారిశుద్ధ్యము, దేహపారిశుద్ధ్యము, దేశపారిశుద్ధ్యము, వస్త్రపారిశుద్ధ్యము, నీటి పారిశుద్ధ్యము, ఆహార పారిశుద్ధ్యముల విషయమున తగిన శ్రద్ధ వహించకుండుటచే ప్లేగు, కలరా, మసూచి చలిజ్వరము, క్షయ, ఉబ్బసము మున్నగువానివలన కలుగు నష్టకష్టములు యింతయని చెప్పవలనుగాకున్నది. పారిశుద్ధ్యపు విషయమున శ్రద్ధలేమిచే మనుష్యులవలెనే పశువులుగూడ అనేక విధములగు వ్యాధులకుగురియై మరణించి అపరిమితనష్టము గలిగించుచున్నవి. కనుక ఇండ్లు, పశుశాలలనిర్మాణము, వెలుతురుగాలి, సరిగా యుండునట్లు గావించవలయును. ప్రతిపురుషుడును, స్త్రీయును దేహపరిశ్రమ చేయుచుండుట ముఖ్యాతిముఖ్యమైనపని స్త్రీలు గృహావరణములో కొద్దిలో కొద్ది తోటఒకటి నిర్మాణము చేసుకొని అందు కూరగాయలు, ఫలవృక్షములు వేసుకొని తోట పని చేయుచుండవలయును. అందుచే దేహపరిశ్రమకలిగి ఆరోగ్యలాభము పొందుటయేగాక, ఆర్థికలాభముగూడగలుగగలదు. మరియు కుక్కుటములను పెంచుటయందు శ్రద్ధవహించుటయు, లాభదాయకమే." మ.ఘ.వ. మన ప్రభుత్వము మనయభివృద్ధిదాయకమైనపనులు చేసుకొనుటయందు ఏవిధమైన అభ్యంతరములు కలిగించుటలేదనియు, పైగా మనయభివృద్ధికి సర్వవిధముల తోడ్పడుచున్నదనియు క్రమపద్ధతి నవలంబించి ఐకమత్యముకలిగి విద్యాభివృద్ధి జేసుకొనుచుండిన సేవిత, సేవకయను తారతమ్యము నశించి సోదరభావముతో మెలుగుచు సర్వవిధకార్యముల చక్కబెట్టుకొను కాలము చూచితీరుదుమనియు నుడివిరి. ఆరోగ్యపద్ధతులను బోధించునట్టి చిన్న ప్రహసనములు మహమ్మదీయ బాలురు ఉర్దూభాషలోను, ఆంధ్రబాలురు ఆంధ్రములోను జనాకర్షణీయముగా ప్రదర్శించి సభాసదుల నానందభరితుల గావించిరి. తదనంతరము నొక మహమ్మదీయ న్యాయవాద సోదరుడు గ్రామసౌశీల్య విషయమై శ్రద్ధగైకొని పనిచేయుటకు ఒక సంఘమును స్థాపించుకొనుట ఆత్యావశ్యకమను తీర్మానము నొకటి ప్రతిపాదించిరి. శ్రీయుత కల్వ శరభలింగముగారు ఆమోదించిరి. పిమ్మట అధ్యక్షుడు మద్యపానమువలనగలుగు నష్టములనుగురించియు, గ్రామపునర్నిర్మాణమును గురించియు ఆంధ్రభాషలో నుపన్యసించుటకు నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ స్థాయిసంఘ ప్రచారకులగు మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారిని కార్యక్రమానుసారము కోరిరి. అంత రావుగారు మద్యపాన పటముల జూపుచు దీర్ఘోపన్యాసముచేసి అందరిని మద్యపానము మానుటకు ప్రోత్సహించిరి. ఇంతలో నమాజువేళ యగుటచే సభ పదిహేనునిమిషములు ఆపివేయనైనది. ఈ సందర్భమున వ్యవసాయ శాఖవారు ప్రదర్శనార్థము తెచ్చిన సామానులను, పుస్తకములు మున్నగువానిని జూచుటకై సభాసదులువెళ్లిరి. నమాజుపూర్తియైనపిదప అధ్యక్షమహాశయులు ఉర్దూలో నుపన్యసించిరి. దానిసారాంశమిది.

"ఇంతవరకు నామిత్రులు చెప్పినవిషయములన్నియు వినియున్నారు. కొన్ని విషయములు నేను చెప్పదలచితి, ఏమన ప్రజలగుమీరు ప్రభుత్వోద్యోగులమగునాతో ఏవేనికష్టములున్నను చెప్పుకొనుటకు భయపడుచుందురు ఇదియే మీలోగల పెద్దలోపము ఎందుకనగా, ప్రభుత్వమువారు మమ్ములను నియోగించినది మీసేవ జేయుటకైగాని, మిమ్ముల బెదిరించి అదరింపుటకుగాదు ఈవిషయమున నిర్భయముపడుచున్నారు ఇదివిద్యాలోపముచేతనేకాని వేరుకాదు మన నిజాము ప్రభుత్వమువారు మీసౌకర్యములు పెంపొందించుటకై వ్యవసాయశాఖ, వైద్యశాఖ, ఆరోగ్యశాఖ పరపతిసంఘశాఖ మొదలగున ఎన్నియో స్థాపించి వేలరూప్యములువెచ్చించుచున్నారు ఏ శాఖ వారివలన మీరు లాభము పొందదలచితిరో ఆయాశాఖలవారికి వ్రాసినచో మీకు వారివలన తప్పక సహాయము కాగలదు ఇదినిజమైనమాట. అడుగనిది అమ్మయైన అన్నముపెట్టదను సామెత తమకు తెలిసినదేకాని ప్రతి పని ప్రభుత్వమువారే చేయవలెనను మేమే అనుభవించవలయుననుట ప్రజలకుధర్మము గాదు. కొన్ని మీరు చేసుకొనవలయును మీచేకానివి వారుచేయుంచెదరు. గ్రామపారిశుద్ధ్య విషయమున ద్రవ్యముచందారూపమున వసూలుచేయవలసినదని మిత్రులు చెప్పియున్నారు కాని, ఎవరిఇంటి ముందు వారు శుభ్రముగానుంచుకొనుచు, ఎవరిగృహములు వారు శుభ్రముగానుంచుచుండిన అంతగా ద్రవ్యమవసరముండదని నా యభిప్రాయము. ఐకమత్యతో పనిచేయుట చాలామంచిది" అనిరి.

తరువాత, పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు సభాసదులెల్లరకు కృతజ్ఞత తెలిపిరి. పిమ్మట, మంత్రిప్రగడవెంకటేశ్వరరావు, ఆంధ్రమహాసభ స్థాయిసంఘప్రచారకులవారు, శీతజ్వరమునుగురించియు, ఆరోగ్య మార్గములనుగురించియు మాక్షికదీపముద్వారా ఆంధ్రమునబోధ చేసిరి! ఈసందర్భముననే, ఆరోగ్యశాఖడాక్టరు గారు ఉర్దూలో ప్లేగు, మసూచినిగురించి ఉపన్యసించిరి ఇంతటితో సభముగిసినది.

శరణబసప్ప జాతర

గుల్బర్గ ౧౦-౬-౪౫.

గుల్బర్గ ఉత్సవాలకు పేరుపొందినది. మొన్నమొన్ననే బందేనవాజ్ ఉర్సు వైభవముగా జరుగుట అందరకు తెలిసినవిషయమే. తర్వాత నాఅర్దిబెహిస్తులో శరణబసప్పఉత్సవము మహావైభవముగా జరిగినది. చుట్టుపక్కలనుండి వేలకువేలు జనులు వచ్చియుండిరి. వ్యాపారులు ముఖ్యముగా పాల్గొందురు. లెక్కలేనన్ని దుకాణములువేయబడి గంటోజులైనా క్రయవిక్రయము బాగాజరుగుచుండును. వ్యాపారుల సాంవత్సరిక సమ్మేళనముబుగూడా ఈసమయముననే జరుగును.

అంగళ్లు వేసికొన్నందులకు పన్ను విధింపబడదు. ఇష్టమువచ్చినవారు చెల్లింపవచ్చును. అది ధర్మఖర్చు చేయబడును. మందిరమునకు జాగీరు మొదలగునదేమియు లేదు. భక్తుల చందాలపైన సేవ్వయును, ఆయు ఆధారపడియుండును. ఐదా వేలకువేలకు వ్యయపరగపబడి మహావైభవముగా జాతర సాగింపబడును.

అజంప్యాను—ఉత్సవసమయమున ఉద్యోగులు, మహాయాభులు, విద్యార్థులు, చదువుకొన్న నాగరికసంఘము ప్రత్యేకముగా పాల్గొనును. ఇక శరణబసప్ప ఉత్సవములో పల్లెటూరి రైతులు, కర్షకులు, శ్రామికులు ఎక్కువగా నుందురని తెలుపుచున్నది.

దొంగనాణెములు చేసినవాడు చిక్కుట

నాందేడులోని ఒక సాహుకారిని దొంగ నాణెముల సిద్ధముచేయునని యనుమానించి రక్షకశాఖవారు పట్టుకొనిరి. ఇల్లు సోదాచేయగా దొంగనాణెములచేయు యంత్రము చిక్కినది, పరిశోధనలు ఇంకా జరుగుచున్నవి.

హంపీ యాత్ర

శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్షస్వాములవారు ౧-౪-౩౬ తేదీన హంపీకిచేరగలరు. ౩-౪-౩౬ తేదీన పంపాపతిస్వామికి వివాహమున్ను, ౬-౪-౩౬ తేదీన శ్రీపంపాపతికిన్ని శ్రీ స్వాములవారికిన్ని బ్రహ్మరథోత్సవమున్ను జరుగగలదు.

రోజుకు ముగ్గురికి పరలోకప్రాప్తి

ఆసిఫాబాదులో "కక్కుడుపారుడు"

(స్వ వి.)

ఆసిఫాబాదు, ౧౪ ఆర్దిబెహిస్తు ౧౩౪౫ నేటికి నాలుగు దినముల నుండి ప్రతిదినము ౫-౬గురు వ్యాధిగ్రస్తులై ౩-౪గురు పరలోకప్రాప్తులగుచున్నారు. వైద్యశాఖవారు చాల శ్రమపడుచున్నారు. గ్రామమందలి కసువు చెత్తను దీయించుచున్నారు నీటిని శుభ్రపరచుటకై బావులలో మందులు చల్లుచున్నారు. గ్రామమధ్యంబునగలనదిలోని నీటినెవరిని త్రాగనిచ్చుటలేదు. ప్రత్యేకమైన రక్షకశాఖవారి నిగ్రానిగలదు. వ్యాధినివారణార్థమునకై ఆలీజనాబు సాహెబు జిలా బహద్దురుగారు గూడా బాగుగా శ్రద్ధచేయుచున్నారు.

రాళ్లవానలచే నష్టములు

కరీంనగరం, ౧౪-౬-౪౫.

సిరిసిల్లాలోకూడ రాళ్లవాన కురిసి ఎంతో నష్టముకలిగినది. ఇక్కడ జంతువుల రోగము ప్రబలినది. వందలకొలది పశువులు నశించుచున్నవి.

పొగాకు, మిరపకాయలు, పత్తి మొదలగు చేతికివచ్చిన పంటలు పాడైనవి. ప్రభుత్వము చేతనైనంతసహాయము చేయవలయునని అక్కడివారలు దరఖాస్తు పెట్టుకొనిరి.

ఆ. న్యూ.

[illegible] ... (అసెంబ్లీ) ... ఆర్థిక (బిల్లు) శాసనమును (Finance bill) ... [illegible]

ప్రవేశపెట్టబడిన శాసనములు(చిత్తు)

[illegible]

అసెంబ్లీ ముచ్చటలు

ఆర్థికబిల్లుపై చర్చ

[illegible]

ఆర్థికశాసనముపై చర్చ

[illegible]

ప్రశ్నలు జవాబులు

[illegible]

* * * * *

[illegible]



గోలకొండపత్రిక

ధాతు నామ సం॥ చైత్ర శు॥ ౯

సోమవారము

సిరిసిల్ల తాలూకా రైతుల మొఱ

సిరిసిల్ల తాలూకా నుండి వచ్చిన రైతులు ౧౨ అగ్రిబెహాస్తురాడు మాల్గుజారీ కార్యదర్శిగారి సన్నిధిలో సమర్పించుకొన్న విజ్ఞప్తినిగూర్చి విచారణ జరుగుచున్నట్లు ఒక వార్త తెలుపుచున్నది. ఇటీవల సంభవించిన రాళ్ళ వానలచే ఆతాలూకా రైతుల స్థితి "గోరుచుట్టుపై రోకటిపోటు" పడినట్లైనది కనుకనే ఆర్తారావములు వెలువడినవి. ఆదెబ్బతోటి ఎన్నియేండ్లనుండియో విచారణీయములై యుండినవారల వ్యవసాయవృత్తి సంబంధములైన కష్టములు అతిదుర్భరములైనవి.

"సిరిసిల్ల తాలూకా రైతుల మొఱ" లో రెండు స్పష్టమైన భాగములు గలవు. ఒకటి ప్రత్యేకముగ సిరిసిల్ల తాలూకాకు సంబంధించిన అంశము. ఇంకొకటి ఒక్క సిరిసిల్ల తాలూకావారికే కాక తెలంగానా యావత్తుకును (ఎక్కువ సామాన్యముగా నల్లగొండ జిల్లాకు) సంబంధించినది.

ఈరెండవ యంశ మేమనగా బావులక్రింది భూములపై, ఇపుడు వసూలుచేయుచున్నట్లు తరీ ధారాలు వసూలుచేయరాదను ప్రార్థన. ఈ యంశము సర్ సాలార్జంగుగారి సంస్కరణ విధానములో కి. శే. వికారుల్ ఉమ్రాగారి అధ్యక్షతన భూమిసన్ను సిద్ధాంత ప్రధాన సూత్రములను సిద్ధాంతీకరించుటకై ఏర్పరుచబడిన ఉపసంఘమువారి ఆలోచనలతో తెగగొట్టబడినది. అప్పటినుండి నేటివరకును ఇది ప్రభుత్వమువారి ఆలోచన పథమునుండి తొలగజాలక పోయినది. బాధితులగు రైతులకు అనుకూలముగా పరిష్కారము కానంతవరకు ఎట్లు తొలగును? రైతులకు ఈపద్ధతిచే కలుగుచున్న బాధలు వివరముగా ఎన్నియోసారులు సభలలోను, పత్రికలలోను, మొరలలోను తెలుపబడినవి. మరల మొన్న ఈపద్ధతిలోగల అన్యాయము సిరిసిల్ల తాలూకా రైతులే తమ విజ్ఞప్తిలో విశదపరచినారు. చతుర్థాంధ్ర మహాసభలో ఇదే విషయమై జేరుబావులీ భూములపై తరీధారాలను తొలగించగోరిన తీర్మానము ఆమోదించబడియుండెను. ఆతీర్మానము, దానినర్థము చేసికొనుటకు తగినన్ని వివరములతో, మాల్గుజారి కార్యదర్శిగారికి, చర్యకైకొరకై, గతఫర్వర్ది ప్రారంభములో నివేదించబడెను. కనుక ప్రభుత్వమువారు ఇంతటితోనైన నరైతుల ఆర్థిక స్థైర్యమునకు అత్యధికాందోళనకరమగు "జేరుబావులీ భూములపై తరీధారాల" భారమును వెంటనే రద్దు చేయుట అవసరము, న్యాయము. ఈదేభాగములో చేరిన యింకొకవిజ్ఞప్తి పటికాలువల క్రింది భూములపై ఇప్పుడున్న తరీధారాపద్ధతిని తీసివేసి, ఖుష్కీ ధారా నవలంబించవలెననియు, ఆకమపక్షము యిప్పుడుండు ధారాలలో మూడవవంతువరకైనను తగ్గించవలెనేగాని భరించుట కష్టమనియు గావించిన మొఱ. దీనికి కారణము సబబుగానే యున్నవి, కనుక ఇదియు ప్రభుత్వమువారు దయజూపదగినవిషయమే.

ఇక మొదటిభాగమేమన మొదటి బందోబస్తుసమయములోనే (౧౨౯౧ఫ.) సిరిసిల్ల తాలూకాలో రైతులు మోయదగినంతకంటెఎక్కువధారాలు విధించబడియుండెను. ఆభారము ఆర్థికదుర్దశలయొక్కయు అననుకూల వర్షాదులయొక్కయు ఒత్తిడిక్రింద మరింత భారమై యున్నది. విజ్ఞప్తిలో చూపబడిన లెక్కలప్రకారము ఎకరముకు రూ ౨౮౪ ల ఖర్చునుండి రూ ౩౦ ల ఆదాయము పోను రూ ౪ లు రైతునెత్తిపై పడుచున్నవి. బహుశా రైతు సొంతముగా కష్టపడువాడగుటచే కూలిక్రిందవచ్చిన ఏకొద్దిపైసలో అతనిభోజనమునకు గతియై యుండవచ్చును. ఇంతకంటెను దయనీయమేమన సిరిసిల్ల తాలూకాలోని భూములకును చుట్టుప్రక్కల తాలూకాల భూములకును నమానమగ నుండియు, చుట్టుప్రక్కలతాలూకాలలో ధారాలకంటె ఎక్కువ ధారాలు సిరిసిల్లతాలూకాకు ఎట్లునిర్ణయించబడెనో సమర్థించజాలము. ఇట్టి స్థితిలో మరల రెండవబందోబస్తు జరిగినదనినచో, ధారాలను హెచ్చించుటకుబదులు తగ్గించుటయే న్యాయమగును. కనుక సున్నాయి కాకముందే రైతులు తమ యాక్షేపణ తెల్పుకొనుటయైనది. ప్రభుత్వమువారు ఈవిషయమున న్యాయము అనుగ్రహించెదరనియే నమ్ముచుండెదము.

మహమ్మదీయులకు మద్యవిక్రయము నిషేధించుట

పీర్లపండుగ నిబంధన

పీర్లపండుగ దినములలో ఏమహమ్మదీయునికిని కల్లు, సారాయి, ఇతరమాదక ద్రవ్యములను ఏదుకాణమువారును విక్రయించరాదనియు, ఏతురకయు పవిత్రదినములలో వీనిని వాడరాదనియు ఇందుకు విరుద్ధముగా జరిపినవారివిషయములో క్రమముగుచర్య నైకొనబడుననియు ప్రభువు గారిఫర్మాను ననుసరించి, కొత్వాలుబహద్దూరు హుకుముజారీ చేసినారు.

న్యాయవాదులతరఫున

౧౯౪౬, ౧౯౪౭ ఫసలీలకొరకు శాసన సభాసభ్యుల ఎన్నికలు

గడచిన ఎన్నికలపరిమితి ఆబాన్ సన్ ౧౯౪౫ ఫ. అంతముతో ముగిసిపోవుచు రాబోవు రెండుసంవత్సరములకొరకు ఇద్దరు న్యాయవాదుల ఎన్నిక జరుగ అవసరమైయున్నది. ఇట్టి ఎన్నికలుకూడ ఆబాన్ సన్ ౧౯౪౫ ఫ. ఆఖరులో జరుగును. ఈ ఎన్నికలకై క్రింద సంతకముచేసిన మేము

మౌల్వి అబ్దుల్లా పాషా, బి.ఏ.ఎల్ ఎల్.బి., హైకోర్టువకీలు పండిత వేంకట రంగారెడ్డి, హైకోర్టు వకీలుగారలు

తగినవారలని విశ్వసించుచున్నాము. కావున తమ అమూల్యమగు అభిప్రాయముల నొసంగి వారల నెన్నుకొని తమ సోదరబృందముయొక్కయు, దేశముయొక్కయు సేవకై వారల కవకాశము కలిగించుటకై న్యాయవాదసోదరులం దరిని ప్రార్థించుచున్నాము.

౧. దివాన్ బహదర్ ఎస్. అరవముదు అయ్యంగారు, ఎం.బి.ఇ., బి.ఏ. బి.ఎల్.
౨. మొహమ్మదు హైజుద్దీన్ అడ్వొకేట్
౩. గోపాలరావు బోరుగావుకర్ అడ్వొకేట్
౪. కాశీనాథరావు వైద్య, ఎం. ఏ., ఎల్ ఎల్. బి. అడ్వొకేట్
౫. అంబాదాసరావు అడ్వొకేట్
౬. మీర్ అహమద్ అలీఖాన్ అడ్వొకేట్
౭. రామచంద్రనాయక్, ఎం. ఏ., బ్యారిస్టర్ ఎట్ లా
౮. మొహమ్మద్ రఫీఉద్దీన్ జునేది అడ్వొకేట్
౯. మొహమ్మదు ఖలీలుజమాన్ సిద్ధీఖి బ్యారిస్టర్ ఎట్ లా
౧౦. మహమూదుఅలీ చేలపూరీ అడ్వొకేట్
౧౧. శ్రీపతిరావు, బి. ఏ, ఎల్ ఎల్. బి. అడ్వొకేట్
౧౨. సయ్యదు నజ్ముల్ హసన్ రజ్వీ హైకోర్టువకీలు
౧౩. సయ్యదు సిరాజుల్ హసన్ తిరుమజీ హైకోర్టువకీలు
౧౪. ఎం. హనుమంతరావు, హైకోర్టువకీలు
౧౫. రామాచారి ,,
౧౬. ఎం. లక్ష్మీనరసయ్య ,,
౧౭. బాలాప్రసాద్ హైకోర్టువకీల
౧౮. గణపతిరావు దేశపాండ్య ,,
౧౯. బాజీమొహమ్మదు ఫయ్యాజుద్దీన్ ,,
౨౦. అబ్దుల్ ఖవీ ,,
౨౧. మనోహర్ ప్రసాద్ బి ఏ. ఎల్ ఎల్. బి.
౨౨. దామోదర రెడ్డి బ్యారిస్టర్ ఎట్ లా
౨౩. గోవిందరావునానల్ హైకోర్టువకీలు
౨౪. సయ్యదుఖమర్ హసన్, ఎం. ఏ., ఎల్ ఎల్. బి. హైకోర్టువకీలు
౨౫. మీరు అక్బరుఅలీఖాన్ బి. ఏ. ఎల్ ఎల్. బి. బ్యారిస్టర్ ఎట్ లా
౨౬. బి. రామకృష్ణారావు బి. ఏ ఎల్ ఎల్. బి. హైకోర్టువకీలు
౨౭. వినాయకరావు కోరట్కర్ బి. ఏ., బ్యారిస్టర్ ఎట్ లా
౨౮. జనార్దనరావు హైకోర్టువకీలు
౨౯. గోవిందరావు గంగాఖేడ్కరు, బి.ఏ.ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు
౩౦. శ్రీనివాసరావుశర్మ బి. ఏ. బ్యారిస్టర ఎట్ లా
౩౧. ప్రతాపరెడ్డి, బి. ఏ., బి. ఎల్. హైకోర్టువకీలు
౩౨. ఎం. రామచంద్రరావు ,,
౩౩. మొహమ్మదు ,,
౩౪. గిరిప్ప బి.ఏ.ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు

ట్రంకు టెలిఫోను ఏర్పాట్లు

మన నగరమును ఇతరప్రదేశములతో కలుపుటకు ట్రంకుటెలిఫోనులు స్థాపించు ఏర్పాటులు ఆలోచనలోనున్నవి.

౧. రాయచూరునుండి గోలాపురము, గుంటకలు వరకు పోవునదొకటి.

౨. సంగారెడ్డి, జేగులూరు, నాందేడు, ఔరంగాబాదు మార్గమున చాళీస్ గాంవరకు మరియొకటి.

మొదటిదానికి వ్యయము మూడులక్షలరూపాయలు, రెండవదానికి ఏడున్నర లక్షల రూపాయలు మొదటిలైనుకలన దక్షిణ హిందూస్థానముతోను, రెండవదానివలన ఉత్తరహిందూస్థానముతోను మనకు సన్నిహిత సంబంధమేర్పడగలదు.

ఇది అంగీకరింపబడినతరువాత, వరంగల్లు, పెద్దపల్లి, నాగపురము మొదలగుచోట్లకు టెలిఫోను స్థాపింపబడుననియు, హైదరాబాదు కలకత్తాతో కలుపబడుననియు, ఆలోచన చేయబడుచున్నది.

రైల్వే ఏజంటు ఉద్యోగసమాప్తి

డి. ఎఫ్. మాక్సు అనువారు ఈసెల అఖరున ఉద్యోగముచు వదలుకొనెదరని తెలియుచున్నది.

మసీదులలో లౌడుస్పీకర్లపర్పాటు

శిష్టాచారులసమ్మతి: ప్రభుత్వాంగీకారము

మసీదులలో లౌడుస్పీకర్లు (ధ్వనివిస్తృతిపరచుయంత్రములు) ఉంచవచ్చునను విషయమును మహమ్మదీయ శిష్టాచారులగు పెద్దలతో చూలోచించి ఆవిషయమున ప్రభుత్వమతశాఖవారు అంగీకారము తెలిపిరి.

హిందువుల పెండ్లిండ్ల బాజాలు ఇండ్ల ఆవరణలోనే

పీర్లపండుగ నిబంధన

పీర్లపండుగలో హిందువులు ఉత్సవములు, పెండ్లిండ్లు శ్రీరామనవమి మొదలగునవి చేసికొనవలసివచ్చినచో బాజావాయించు విషయమున ప్రభుత్వమువారు క్రిందివిధముగా ఆజ్ఞాపించినారు—

ఇట్టిఉత్సవములు ఇండ్లయొక్కయు, దేవాలయములయొక్కయు ఆవరణలో చేసికొనవచ్చును సాధారణమైన బాజాలు ఆయాఆవరణములలో వాయించుకొనవచ్చును. వీధులలోనుండి బాజాలతో ఊరేగింపులు పోగూడదు

కొర్చలు, మహతాబుగిరీలు అలమలకై ఉపయోగించుటకుగాను ఎగురను తయారుచేయగూడదనికూడ నిషేధించినది.

ఇజిప్టుదేశపు వైజ్ఞానికునిరాక

శేకుఅబ్దుల్‌హాలీముఅను ఇజిప్టుదేశపు విద్యాంసుడు. మహమ్మదీయ రాజ్యములలోని విద్యావిషయముల పరిశీలించి తెలిసికొనగోరి బొంబాయికివచ్చినారు. త్వరలోనే ఆయన తన భార్యతోకూడ హైదరాబాదు రానున్నాడు.

పీర్లపండుగలో కోత్వాలుబల్దా కార్యాలయముండుకాలము

జనులసౌకర్యముకొరకు పీర్లపండుగ సెలవు దినములలో ౨౨,౨౮,౨౬,౨౭ ౩౧ అర్దిబెహిష్టు తారీఖులలో ఈకార్యాలయము పగలు ౧౧ నుండి ౨ గంటలవరకు పనిజరుపుచుండవలయునని కోత్వాలుగారు ఆజ్ఞాపించినారు.

సైన్యమునకు శ్రీరామనవమిసెలవులు

సర్కారుఆలీవారి శాఖాయినా సైన్యమువారికి ఉగాది, శ్రీరామనవమి మొదలగు కొన్ని సెలవులు మంజూరి చేయబడినవి.

బజారుధరలు

దడువైరామన్నగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౯—౬—౧౩౪౫ ఫ.

		పల్లా ౧౭ రు అ వ.
ఒకాళి గోధుమలు		„ ౧౫—౧౫౹
గోధుమలు తెలాల్య మొ॥		౧౩—౧౩౹
బియ్యముదొడ్డువి క్రో॥ మొ॥		„ ౧౨—౧౨౻
„ సానకరాంలు క్రొత్తవి,		౧౪—౧౪౹
„ డిటో పాతవి		„ ౧౬—౧౬౻
„ క్రిచిసాంబారులుకొత్తవి		„ ౧౬—౧౬౹
„ రామసాగరాలుకొత్తవి		„ ౧౩౹—౧౩౻
„ డిటో పా॥		„ ౧౪—౧౪౻
„ పిచోడీలు మొదలు,,		౧౭—౨౦
కందులు	పెద్దవి „	౯—౯౹
కందిపప్పు	పెద్దది ..	౧౩—౧౩౹
పచ్చిపెసలు		„ ౧౦—౧౦౹
పెసరపప్పు		„ ౧౫—౧౫౹
నల్లపెసలు		„ ౬౻—౬౻
మినుములు		„ ౭౻—౭౻౽
మినప పప్పు		౧౩—౧౩౹
ఉలవలు		.. ౭౻—౭౼
జొన్నలు		„ ౭౻—౯౻౽
శిర సెనగలు		.. ౧౨—౧౨౹
సెనగలు	కొత్తవి	౬౻౬౻౽
పుప్పు		„ ౧౧౻—౧౧౻౽
తవుడు		„ ౩౻—౪
పచ్చిగింజలు		„ ౬—౭
అలచందలు		„ ౬౻—౬౹
ఆనుములు		„ ౭—౭౹
బటానాలు		„ ౼—౩
తెల్లనువ్వులు		„ ౧౭—౨౦
బెల్లము		„ ౧౦—౧౧
ఎఱ్ఱ చక్కెర		„ ౧౩—౧౪
తెల్ల చక్కెర	కేరంకి	„ ౧౩—౧౩౹
మదరాసుచక్కెర	„	„ ౧౨—౧౨౻
వేరుసెనగ	చిన్నవి	„ ౧౫—౧౬
పసుపు		౧౩—౧౩౽
మిరప కాయలు మొదలు		౧౯—౨౦౹
చింతపండు క్రొ॥ మొ॥		౧౭౻—౨౦

అల్లం	12సేర్లకు మొదలు	౧౻౽—౨
సొంఠి	40 సేర్లకు	౪౨—౪౨౻
పుల్లికడ్డి	పల్లా 18	౬౻—౫౻
దుల్లికడ్డి	,	౨—౧౻
వేరుసెనగనూనె	12 సే॥	౩౻—౩౻౽
చింతపండు పాతవి		౧౬౻—౧౩౻
కుసుమలు		౭౻—౭౻౽

గడ్డినువ్వులు	౧౨౹—౧౧
లంకలు	౭౻—౯
లంకపప్పు	౧౦—౯
లంకపిండి	౧౯—౧౧౹
ధనియాలు	౧౻—౨
సోమ	౧౽—౧౻

అసెంబ్లీముచ్చటలు

౫ వ పేజి తరువాయి

ఆంగ్లో హైందవుల మొఱలు

సర్ హెన్రీగిడ్నీగారు ఆంగ్లోహైందవులకు క్రొత్తశిక్షలు కల్పించబడినకారణముచే అరికాసనమును ప్రతిఘటింపబూనిరి. ఇప్పుడు రైల్వేలలో జీతాలను ప్రారంభమునుండి పైవేట్లు సముగూడ నూటికి ౨౦ వంతున తగ్గించుటచే ఎక్కువను భుజవనములను అలవడిన ఆంగ్లోహైందవులపైన మేర్పడినాయి ఇది ఇండియా ప్రభుత్వమువారును, సెక్రటరీ అఫ్ స్టేట్ గారును ఇచ్చిన వాగ్దానములకు విరుద్ధమనియు, కొత్తే ఆంగ్లో హైందవులకు సలహాలుగా నైనకొన్ని కొత్తమును అధికముగా నియమించవలెననియు గిడ్నీగారు చెప్పగా, సభలో ఎవరోయుండి "ప్రాముఖ్యతో" అని ఎప్పొకెను. ఆవమానమును సాహొదించుటచే కొన్ని వేలరూపాయలకంటె ఎక్కువ కర్చుతగలదని గిడ్నీ గారు చెప్పిరి.

జోషీగారులేచి కార్మికుల మొఱలు కార్మికుల పక్షముననవాదించిరి. వ్యవసాయమందును, పరిశ్రమలందును కార్మికుల కూలిరేట్లు తగ్గిపోవుచున్నవనియు, నిరుద్యోగము హెచ్చుచున్నదనియు, ఎంత హెచ్చుచున్నది వివిమున్నట్లు సంఖ్యావివరములను తెలిసికొనుటకు తగిన సంస్థనొకదానిని ప్రభుత్వమువారుకి స్థాపించవలసినదనియు చెప్పిరి. బడ్జెటులో మిగిలినదికదాయని పన్నులు తగ్గించుమపోవుటయు క్రమకాదనియు, దానిని గ్రామోద్ధరణమునకును, పారిశ్రామికాభివృద్ధికిని, కార్మికుల కష్టనివారణమునకు ఉపయోగించవలసినదనియు సూచించిరి.

సర్ లెస్లీహడ్సన్ గారు సుంకములు ఎక్కువ చేయవలెననియు, ఆదాయపుపన్ను మీదను, సూపరు పన్ను మీదను సర్ ఛార్జీలు తీసివేయవలసినదనిరి.

జాఫరుల్లాఖాన్ గారు [ప్రభుత్వపక్షమున] గిడ్నీగారు ఆంగ్లోహైందవులవిషయమై మొఱపెట్టినదానికి సమాధానమిచ్చుచు సర్కారుకొలువుద్యోగములకు అనుభవములగల క్రిందివారలనే తీసికొనుపద్ధతి పెట్టినందువల్ల నేరుగా పైఉద్యోగములలోనే చేరు ఆంగ్లోహైందవులకు రైల్వేనౌకరులు దొరకుటలో కష్టమున్నమాటనిజమేనని అంగీకరించి, అవిషయమై ఆలోచించగలమనిరి కాని ఏదైనను నిర్ణయము జరిగిన తర్వాత అనిర్ణయమును సడలించుమతికి సముచితముండ అందరి. సత్యనారాయణ సింగుగారును, అజహారలీగారును ఉపన్యసించినతర్వాత ఒజటుభక్షపరగు సంజీవరావుగారు కొన్ని ఆక్షేపణలకు సమాధానములనిచ్చిరి. ప్రభుత్వమువారి ఖర్చు ఎక్కువైనదని జి. బి. పంతుగారు చేసిన ఆక్షేపణను ఖండించుచు ౧౯౩౩-౩౪ సంవత్సరపు అంకెలతో పోల్చిచూచినచో ఈ హెచ్చుదల జీతములలో కోతలను పునరుద్ధరించుటచే కలిగినదిమాత్రమేయని స్పష్టపడునని. అనేకసభ్యులు అర్థిక సభ్యుడు గ్రిగ్గుగారు మంచిరోజులు వచ్చినవని చెప్పినందుకు ఆక్షేపించియుండిరి. దానికి సమాధానమిచ్చుచు సంజీవరావుగారు అర్థికసభ్యుడు చెప్పినమాట అదికాదనియు, మంచిరోజులు రానున్న సూచనలగపడుచున్నవని మాత్రమే వారు చెప్పిరనియు చెప్పిరి. ఆసూచనలున్నది నిజమేనని సమర్థించుచు, దేశములో జరుగుచున్న వాణిజ్యము హెచ్చుటయు, సేవింగ్సు బ్యాంకులలో దాచిపెట్టుకొన్నధనము, పోష్టల్ క్యాష్ సర్టిఫికేట్లు హెచ్చుటయు మొదలైనవి కావా అనిరి. మరేగ్గియులేకయున్న ... నమ్మకమునుదున్నా రనువాసిను ఈసేవింగ్స్ బ్యాంకుల ధనము హెచ్చుటయే ఋజువు చేయుచున్నదనిరి. ... కొనుటను ... ధనము ...

సాం వెంకటాచలంచెట్టిగారు ఉపన్యసించుచు సంజీవరావుగారి ఊహ తప్పనియు, సేవింగ్సు బ్యాంకులలో నిలవలు హెచ్చుటు డబ్బును పెట్టుబడి పెట్టుటకు మార్గము లేకుండుటచే సూచించుచునని చెప్పిరి.

డాక్టర్ బెనర్జీగారు జీతములను, పెన్షన్లను ఇతర యుంకుప్పులును తగ్గించుకొని అంతటిమిగులు డబ్బును ప్రజారోగ్యము, విద్య వ్యవసాయాభివృద్ధి మున్నగు కార్యక్రమములకై ఖర్చుపెట్టవలెననిరి ... గారు యొక్క ఎగుమతి ప్రభుత్వమువారు తలచినట్లు ఎక్కువ ఆదాయము సంపాదించవలెను. కొరికయే కారణమైనచో ప్రభుత్వమువారు బంగారుపై ఎగుమతులపై సుంకము విధించినను ఎగుమతిచేయువారలు తగ్గిపోగా ప్రభుత్వమువారు అట్టి పన్నువిధించి ఆదాయము పొందవచ్చునని సూచించిరి. చిన్నచిన్న పరిశ్రమలను అభివృద్ధిపరచవలెననికోరిరి.

సభమరుసటిరోజుకు వాయిదా పడెను.

* * * *

మరల మార్చి ౧౫వ తేది గురువారమునాడు సభ సమావేశమైనప్పుడు, హామాట్రిడ్జి కంట్రాక్టు విషయములో భారతదేశము యొక్క అర్థిక పారిశ్రామిక క్షేమములను ప్రభుత్వము గమనించలేదను విషయమును చర్చించుటకై ఆడ్జెర్న్‌మెంటు ప్రతిపాదన చేయుటకు నోటీసిచ్చియుండిన పండిత్ నీలకంఠదాసుగారు ఆనోటీసును తమపక్షముయొక్క కోరికపడ్డులె వాపసు తీసికొనినట్లు అధ్యక్షులవారు ప్రకటించిరి.

జి.యస్. గుప్తాగారు భూమిపన్నును వెంటనే తగ్గించవలసినదనియు, మధ్యరాష్ట్రములో ౧౫౪ ఎకరాలవరకును, ఇతర రాష్ట్రములలో ౧౦ ఎకరాలవరకును పన్ను విధించరాదనియు సూచించిరి అంకోళాపైగు, బొంబాయి అహమ్మదాబాదు లాభార్థమై ప్రస్తుతయొక్క అభివృద్ధికై ప్రయత్నములచేయుచు అంతకంటె ముఖ్యముగు వరిఅభివృద్ధికై ఏమాత్రము యత్నముచేయనందుకు ప్రభుత్వమును ఆక్షేపించిరి.

సర్ ఫ్రాంక్ నాయిస్ గారు ఈ ఆక్షేపణ సమాధానమిచ్చిరి సామ్రాజ్యవ్యవసాయ పరిశోధక మండలి యాజమాన్యమున ఒకవరికమిటీ పని చేయుచున్నదనిరి. ప్రత్తి అభివృద్ధికై చేయు పరిశోధనలకు ఖర్చుఅంతయు ప్రత్తిపరిశ్రమకై వసూలు చేయబడిన సెస్సునుండి లభించుచున్నదని, పంచదార పరిశ్రమ జాబులుకూడ అట్టిఖర్చును భరించగల్గుదురాయని అడిగిరి

జోషీగారు లేవనెత్తిన అంశములకు సమాధానమిచ్చుచు, నిరుద్యోగము హెచ్చలేదనిరి. పరిశ్రమాభివృద్ధినికోరినవారలకు సమాధానమిచ్చుచు అవిషయము రాష్ట్రీయ ప్రభుత్వములదనియు ఇండియా ప్రభుత్వమువారి చేతిలోనున్నంతవరకు వారు చేయుచునేయున్నారనియు. ఢిల్లీలో పారిశ్రామిక ప్రదర్శనముచూచినచో దేశములో ఎంతపరిశ్రమాభివృద్ధి జరిగినదో బోధపడునని చెప్ప. "చూడండి నేను స్వదేశవస్త్రము వేసికొన్నాను, స్వదేశీసాక్సు తొడుగుకొన్నాను, స్వదేశీలాగు ధరించినాను, స్వదేశీహ్యాటు ధరించినాను" అనిరి స్వదేశీ సిగరెట్లనుకూడా కాల్చుచున్నాను అనేవరకు అందరును నవ్విరి. ఇటువంటి మోటారుకార్లు మున్నగు పెద్దపెద్ద పరిశ్రమలు స్థాపించలేదని ప్రశంసించుటకు వారి వాదన ఉపయోగించవచ్చును. కాని దేశములో వ్యవసాయ పరిశ్రమలు సమమముగ రైతులకు తోడ్పడుటకు చిన్నచిన్న పరిశ్రమలు అధికముగ ... జరుగుచున్నవనిరి

దేశములో జనసంఖ్య ఎక్కువగుచున్నందున కలుగుచున్న కష్టములనే సభ్యుడును పేర్కొనవలసి చింతించిరి.

జనసంఖ్య చాల దరిద్రస్థితిలోనున్నదని అందరు ఘోషించుటచే ఇతరులు, యిదంతయు నిజమేనా? యనకొక్కరిగాని వరవడి చేయుండపోవుటకు ఋయను తో దేశముయొక్క వరవడిని జెడతీ సాటిచే రైల్వేలు ట్రాఫికుయమున పనిచేసినవనియు, ... గాని అన్ని శాతము అబ్బులో నాలుకగల వంతుకు నిలువవల్లు తగ్గించవలసినదనియు అంకెలతో నిరూపించిరి.

డా॥ సయ్యద్ సాహెబుగారు సరిహద్దు రాష్ట్రములో అధికారులవలన జరుగుచున్న అన్యాయములను ఆక్షేపించిరి. భారతీయులకొసగబడు శిక్షణవిధానము సరిగాలేదని చెప్పుచు ఒకప్పుడు క్రింది అధికారిని (అతడు హ్యాటువాలా) చూచి పైయధికారియగు భారతీయుడు సెల్యూటుచేసినందున కోపముతో గారపట్టిను చూడగానే చేయి పైకి పోవు అభ్యాసమేర్పడునట్లు శిక్షణ మొసగబడినదని ఉదహరించిరి. ఛటోపాధ్యాయగారు బెంగాలు రాష్ట్రములో నిర్బంధముల నేకరువుపెట్టిరి. వారి ఉపన్యాసమధ్యమున మధ్యాహ్నభోజనమునకు సభవారు లేచిపోయిరి.

మరల సభకూడినతర్వాత అర్థిక సభ్యుడు సమాధానమొసంగుదురు, గోవింద వల్లభపంతు, యూరోపియపక్ష నాయకుడు దప్ప మరెవరును అర్థికశాసనమునుగూర్చి ఒకముక్కైనను మాట్లాడలేదనియు, కొందరు ప్రాచీనకాలమునుండి ప్రపంచచరిత్రను ఉపన్యసించిరనియు, ఒకసభ్యుడైనచో రెండు మూడుకోట్లనైనను చేర్పుటకు కోరెననియు. సైనికునికి రూ. ౧౨౦ల వంతున జీతము లెక్కించినను సంవత్సరము ౧౬కి సేనకై ౩౬౦ కోట్లరూపాయ లగునదనియు చెప్పగా అందరును నవ్విరి.

భారతదేశము పూర్వకాలములో సుఖముగానుండినది, అంగ్లేయులకాలములో చాలా క్షీణదశకు వచ్చినదని కొందరుసభ్యులు చెప్పిన మాటలను ఖండించుచు గ్రిగ్గుగారు అంగ్లేయులకాలములోనే దేశము చాలా బాగుపడినదని కొందరు చరిత్రకారుల ప్రమాణములను చే ర్కొనుచుండ, సభ్యులు వారి ఉపన్యాసమును సాగనియక గోలపెట్టుచుండిరి. వేదములో కొవమునగూర్చియు పన్నులనుగూర్చియు, ఉప్పుపన్నునుగూర్చియు పేరొక్కబడినది, చంద్రగుప్తునికాలములో ౧౨౫ ఏండ్ల కరువువచ్చెను అని గ్రిగ్గుగారు చెప్పగా. అందరు పక్కున నవ్వి ఈమాటలు ఎక్కడివున్నవో చెప్పగలరా అని అడుగ గ్రిగ్గు గారు ఫిండ్లేషిరాజ్ గారు సంగ్రహించిన కొన్ని పత్రములలో నున్నవనిరి. అందరునవ్విరి.

రక్షణకు వరములను విధించవలెనన్న దానికి సమాధానమిచ్చుచు, అమాట చెప్పినవారు పరిశ్రమలు స్వతంత్రముగా నిలువగలుగవలెనన్న అంశమును, అట్టిసుంకములచే ప్రభుత్వము యొక్క ఆదాయమునకు తగ్గిపోవుననను అంశమును ఆలోచించుటలేదనిరి ఈసుంకములు పెంచుచు ద్రవ్యమును స్వదేశమునను పెంచి గాష్ట్రీయ స్వాతంత్ర్యమును ముందుకుసాగించుచుండుట తనక్షేమము తీరనిరి.

రుదకు అర్థిక సాసనమును ఆలోచించవలెనను ప్రతిపాదన సభవారిచే నామోదింపబడెను.

* * * *

మార్చి ౨౧ వ తేది శుక్రవారము నాడు సభ మరల సమావేశమయ్యెను. నేడు ప్రశ్నలసమయము రుగతి రదికరముగా లేదు. లాలా శ్యామలాలుగారు రైల్వే నౌకరుల యూనిఫారములకు ఖద్దరు కొనవలసినదని సూచనను ప్రశ్న ద్వారా చేయగా జాఫరుల్లాఖాన్ గారు జవాబిచ్చుచు, ఖద్దరు ఎప్పుడును ఒకేవిధముగ మందమనియు అంతేకాక అది మిల్లుగుడ్డ యుండు నంతకాలము ఉండదనియు ఆక్షేపణ తెలిపిరి

సత్యమూర్తిగారు ఏడను విషయమై అడిగిన ప్రశ్నకు మెట్కాఫుగారు జవాబిచ్చుచు, ఏడను ఇండియానుండి వేరుచేయబడువంతవరకు ... ప్రజల సంరక్షణ బాధ్యత ఇండియా ప్రభుత్వముపైననే యుండుననియు ఇటలీ అబిసీనియా యుద్ధ సందర్భమున ఏడనువాస్తవ్యులక్షేమ కాపాడుటకు తగినచర్యల నైకొనుటకై ఇప్పటికి ౧౦౦౦౦ పౌనులు ఇండియా ప్రభుత్వముచే సహాయము చేయబడినవనియు చెప్పిరి. ఇచర్యలేమో తెలుపవీలులేదనిరి.

పిమ్మట గతవారము చర్చించబడిన అర్థిక శాసనము(బిల్లు) యొక్క ... పై చర్చ ప్రారంభింపబడెను. మొదట పండిత్ నీలకంఠదాసు గారు రూ. ౧-౪-౦ ల ఉప్పు పన్నును రద్దుచేయుటకై సవరణను ప్రతిపాదించిరి. డాక్టరు ఖరే గారు, లాలా శ్యామలాలు, రామనారాయణసింగు గారు, ప్రొఫెసరు రంగాగారు ఉప్పుపన్ను రద్దుచేసినచో బీదలకు భారముతగ్గునని సవరణను బలపరచిరి. గ్రిగ్గుగారు విశేషముగా మాట్లాడవలసినచేను. కాని ఆపన్ను రద్దుచేసినచో ఇండియా ప్రభుత్వమువారికి ౮ కోట్లు నష్టము కల్గునని దానికి ప్రతిఘటించిరి. జిన్నాగారు ప్రభుత్వమువారి విధానముతో నిష్టములేక వారికి సహాయపడ దలచలేదుగాని, ఈ పన్ను తీసివేసినచో కలుగు బడ్జెటులోటును భర్తీచేయు ఉపాయమును ప్రతిపక్షము సూచించనందువలను, దేశములకు ఆపన్ను రద్దుచే ఎక్కువభారము తగ్గునని తమకు గట్టినమ్మకము లేనందువల్లను, సవరణను తమపక్షము బలపరచజాలదనిరి. అనిగారు ఈ ఉప్పుపన్ను రద్దుచేయవలెనని ౪౦ ఏండ్లుగా ప్రజలు కోరుచున్నారనియు, ఇప్పటికైనను ప్రభుత్వమువారు క్రమక్రమముగా ఈపన్నును తగ్గించెదమని మాటయిచ్చినచో సవరణను ఉపసంహరించుటకు వీలున్నదని అనిగారు చెప్పిరి. సత్యమూర్తిగారు జిన్నాగారికి సమాధానమిచ్చుచు, దరిద్రులకు భారము తగ్గినను విషయము ఏమాత్రముగాని సంశయించపనిలేదనియు, ఇక ఉప్పుపన్ను పోయినచో వచ్చిన లోటు భర్తీయగుటకు మార్గములు ప్రతికూలపక్షము చూపవలసిన అవసరములేదని జిన్నాగారే అంగీకరించిన సూత్రము చేతులు ముఠ్ఠనియు, అయినను సూచించెదననియు చెప్పుచు, జీతములలో నూటికి ౧౦ వంతున తగ్గింపు, రివర్సుకౌన్సిలు రిజర్వుఫండు తీసివేయుట, ఆదాయ మార్గములను సరిగా అంచనా వేయుట — వీటి అన్నిటివల్లను ౮ కోట్లు చేకూరగలదనియు చెప్పిరి ప్రభుత్వమువారు అధమపక్షము ౪-౦ ఏండ్లలో అపన్నును పూర్తిగా తీసివేయగలమని మాటయిచ్చినను చాలుననిరి.

తుదకు ఓట్లు తీసికొనగా సవరణకనుకూలముగ ౫౭ మందియు, ప్రతికూలముగ ౭౧ మందియు ఓట్లిచ్చిరి. జిన్నా పక్షమువారు ఎటుగాని ఓట్లిచ్చిలేదు

కార్డుల వెల తగ్గింపు

శ్రీ ప్రకాశగారు టపా అధికారులకు సిపాయిలు తెలుపు జాబులపై టిక్కెట్టుపెట్ట నవసరములేకుండ చేయవలెనని కోరిరి. టపా అధికారి బేవూరుగారు ఇట్టి ఏర్పాటున్నప్పుడు ఒకసారి అది దుర్వినియోగము చేయబడెననియు. ఒక ఒడిపంతులు పిల్లలకు దరఖాస్తువ్రాయుట నేర్పించగా, పిల్లలు అభ్యాసముచేయుచు టపా అధికారులకేర జాబులువ్రాసి చేయుచుండెడివారనియు, దినిచే టపాశాఖకు ప్రత్యక్షనష్టము లేకున్నను, అధికారులకు కష్టమనియు చెప్పగా అందరునవ్విరి. శ్రీ ప్రకాశగారు ప్రతిపాదనను వాపసు తీసికొనిరి. తర్వాత బాతిరిపోస్టుకార్డుల వెల అర్ధణాకును, రిప్లైకార్డులకు ఒకణాకును, బొమ్మల పోస్టుకార్డుల వెల ౯ పైలకును తగ్గించకోరిరి. బేవూరుగారు బొమ్మలపోస్టుకార్డు సార్టు ప్రస్తుత రైల్వేవారు బొమ్మల ఖర్చులిచ్చుటచే జరుగుచున్నదేగాని అది టపాశాఖవారి ఏర్పాటుకాదనిరి. అట్టి దానిని చర్చలో చేర్చరాదని జిన్నాగారు ఆక్షేపించిరి అధ్యక్షుడు నూచన నంగీకరించెను. అందుపై జిన్నాగారు శ్రీ ప్రకాశగారి ప్రతిపాదనలో పోస్టుకార్డులను సంబంధించినంతవరకు వేరు చేయుచో తమ పక్షమువారు దానికిమాత్రము ఓటీయవలెనను అభిప్రాయము సూచించిరి. అధ్యక్షుడు అంగీకరించకపోగా స్వర్థముగా తన మాటకు వచ్చేవో ట్లు వేసికిపోగొట్టుకొనవలెనని శ్రీ ప్రకాశగారు అనూచనను వాపసు తీసికొనిరి. ఆదేసూచనను బొమ్మల సంగతివదలి, వేర ఒక సంపూర్ణ ప్రతిపాదనగా డాక్టర్ బెనర్జీగారు, చెప్పిరి. సర్ ఫ్రాంకు నాయిస్ గారు జవాబిచ్చుచు తక్కువలో అనూచన నంగీకరించవీలు పడదనిరి. ఓట్లు తీసుకొనుటకు ముందు సభ పోస్టు కార్డుల వాయిదా వేయబడినది. తరువాయి జరిగిన బెనర్జీగారి ప్రతిపాదన అర్థిక సభ్యులచే నామోదింపబడెను.

గోలకొండగ్రంథాలయము

వెంకటరాం అండుకో ప్రకటనములు

(బ్రాంచి — మార్కెటువీధి,

సికింద్రాబాదు

ఉస్మానియా తెలుగువాచకము.

(మొదటితరగతి) ప్రొ. రాయప్రోలు సుబ్బారావుగారు, గ్రంథకర్త
వెల. పుటలు ౨౦

పుటలన్నియు హాఫ్టోనుబొమ్మలతో ముద్రించినారు. అక్షరాభ్యాసము చేయువారి కనుకూలముగానుండునట్లు వ్రాసినారు మొదటిదగు శ్రీసర్వభూపాలుగారి చిత్రపటముగనున్నది అది వారిపట్టాభిషేకము నాటిదిగానున్నది ప్రతిపుటపై పటములుకలవుకాని కొన్ని ఆకర్షణీయముగాలేవు. ఉర్దూపదములలో నచ్చటచ్చట కొన్ని తప్పులున్నవి "బజార్, ఇస్పంధాను, ఆర్దిబెహిస్తు" ఇత్యాదులు.

భక్తినామ మహిమ

కర్త ముత్తునూరి వేంకట లక్ష్మీనరసింహారావుగారు వెల ౫ అణాలు కలారు. పుటలు౧౫౦.

అచ్చుఅందము. వెల సరసము సచిత్రము. విషయగౌరవమునుబట్టి యెల్లరాదరింపదగినది. మహాపురుషుల జీవితములు. అభ్యసుల బోధము మున్నగునవి ఆకర్షణీయముగా మంచి శైలిలో వ్రాసినారు.

సివిక్సు వాచకము

కర్త: జి. వి. రామమూర్తి గంతులుగారు. వెల ౬ అణాలు కల్దారు. పుటలు ౧౨౪.

ఇది బ్రిటిషిండియాలోని ఐదవతరగతి విద్యార్థుల కుపయోగించునట్లుగా వ్రాయబడినది. మనరాష్ట్రమువారును బ్రిటిషిండియాలో పౌరసత్వ హక్కులనుగురించి తెలిసికొనుటకు పనికివచ్చును. ఇందు వ్యవసాయము, వ్యాపారము, న్యాయస్థానములు, ఆరోగ్యము, స్థానిక స్వపరిపాలన మున్నగువిషయములను గురించి వ్రాసినారు.

శ్రీకృష్ణ చైతన్య మహాప్రభుచరిత్ర

కర్త: విన్నకోట వేంకటరత్నశర్మగారు. వెల ౧ అణా కల్దారు. పుటలు ౩౬.

అన్నిటికన్న మంచిపద్ధతియేమన పుటలెక్కువ వెలఅతిస్వల్పము, విషయము అందరికిని సులభగ్రాహ్యముగానుండుట. ఈగ్రంథములో వంగాలు జన్మించిన భక్తాగ్రేసరుడగు శ్రీకృష్ణచైతన్యులవారి జీవితచరిత్రను వ్రాయబడినది. చైతన్యుని కొందరి మహాత్ముడియు భక్తుల చరిత్రము ఇందు వ్రాయబడినది. అక్షభక్తులను అధికారులు కష్టపెట్టినను జంకక తమభక్తిని ప్రకటించిన ఘట్టమును చాలరమ్యముగానున్నది.

జీవిత లక్ష్యము.

కర్త ముత్తునూరి వేంకట లక్ష్మీనరసింహారావుగారు. పుటలు ౧౬౦. చిన్నసైజు. వెల ౪ అణాలుకల్దారు.

ఇందు భక్తి,వేదాంతము. జీవితములో నడుచుకొనవలసిన ధర్మములు మున్నగునవి సులభశైలిలో వ్రాయబడినవి. గ్లేజుకాగితములు, ముద్రణ అందముగానున్నది. సర్వుల కుపయోగకారి.

ఆంధ్రుల చరిత్రము

చరిత్ర పరిశోధన శ్రీ చిలుకూరు వీరభద్రరావుగారు వ్రాసినది. పుటలు౬౦౦. వెలరు.౨. కాకతీయ సంపుటము. వెలువడినది. విమర్శనముంతలో ప్రకటించుచు

బాలికలఉన్నత పాఠశాల

రాజాబహదూర్ వెంకటరామారెడ్డి, ఓ. బి. ఇ. గారి జన్మదినోత్సవ సందర్భమున ఉపాధ్యాయ సంఘపక్షమున చదువబడిన పద్యములు

సీ. ఏమహనీయుని యొనరించినదయచేసి
పాఠశాలాకన్య ప్రథితయయ్యె
ఏపూజ్యచర్యుని యౌదార్యమునజేసి
సిగపువ్వువాసిక చెలువుగులుకు
ఏధీరుపటుదీక్ష యుద్యాన్నశ్రీకనను
ఒకయింటియిల్లాలి నొనరజేసె
నేక్ష్ప సాకారుడింత తెక్కుడుశ్రద్ధమై
యీ పెసారెకు దీక్ష నెలమిగనెనో
తే. రాజబహదూర్ వెంకటరామరెడ్డి
కౌయుదారోన్నత సంపదలందజేసి
యాంధ్రులందతి మన్ననలందుమయ్య
సర్వలోకేశ జగదీశ సాగసాక్ష
శా॥ మానోన్నతౌమహనీయకీర్తి సుమ
మావ్యాప్తాఖిలాశాతటః
సౌజన్యం ప్రభుతాదయాది
సుగుణైర్భాస్వత్స్వరూపోజ్జ్వలః
అన్యూనప్రభుదత్తరాజ
బహదూర్ విఖ్యాతనామాంకితః
రాజావేంకటరామరెడ్డి
జయతా మాచంద్రతారం భువి॥
శా॥ స్వానేజన్మదినోత్సవం సుమహతాం
యత్కృత్తమనోద్గతా॥
ధ్యాయంధ్యాయ మనిందితం
ప్రవిమలంతద్భక్తి గాథాశతం
తత్పంథాన మనుప్రజంత
విమలాంతర్వర్తిస్వాంపద్ధతిం
వర్ణంవగమతిభద్రనిర్వైహై
రస్యోస్తు ఆనోన్నత్సవః
శా॥ ఆయురారోగ్యం వితరతు సదా
దేవదేవో మురారిః
నిప్రత్యూహాంభవతు
భరతామార్గసిద్ధిః పరేశ్యః
కర్పూరాలోకలయతు
భువంతే కులాకీర్తికాంతా
రాజా సోజయతు
బహదూర్ వేంకటోరామరెడ్డిః.

శిరోమణి సి. హెచ్. రంగాచార్యులు.
20-8-36 (సంస్కృత పండితుడు)

ఆంధ్రనిధికి విరాళములు

ఆంధ్రస్థాయిసంఘమునకు ఈక్రిందిమహాశయులు అత్యంత ఔదార్యముతో నొసంగినవిరాళముల వివరములు:—

ఈళ(౧) శ్రీయుత వేంకటరెడ్డిగారు వకీలు బోధనుపాడు (హైమనగరము) చతుర్థాంధ్రమహాసభలో చేసినవాగ్దానము బాబతు ౫౧-౦-౦

(౨) శ్రీయుత వ. శ్రీనివాసరెడ్డిగారువకీలు జాంబాగు, చతుర్థాంధ్ర మహాసభలో చేసినవాగ్దానము బాబతు ౫౧-౦-౦

(3) శ్రీయుత శ్రీపాటిల వెంకట్రెడ్డిగారు పటేలు, అనతోట పల్లి తా బాన్సువాడ, బోధన్ కొండ. ౧౧-౦-౦

ప్రముఖులగువదరస్థాయిసంఘమునకు ఔదార్యపూర్వకమైనకలితద్దాతౌవందనములు తెలుపుచున్నాము.

సిరిసిల్ల మహాసభలో నిధికొరకు వాగ్దానము చేసిన ఇతరమహాశయులను వేనుభిలుకైన విరాళములనొసంగి స్థాయిసంఘముయొక్క కృతజ్ఞతాపాత్రులు కాగలరనియు మరల సవినయముగా వేడుకొనుచున్నాము విధేయులు

కార్యదర్శులు { సురవరము ప్రతాపరెడ్డి, మందుముల రామచంద్రరావు

బాలికల ఉన్నతపాఠశాల ఉపహారవిందు

[విలేఖరి]

ప్రథమచికిత్సా పరీక్షయందు చేరిన ౧౫ మంది అభ్యర్థినులందరు పరీక్షలో కడతేరిరి. శిక్షణ పక్షమున బోధకులుగానుండిన డాక్టరు జోజఫ్ ఇస్రాయిల్ గారికి గతవారంగి విహారము నాడు సాయంకాలము నాలుగున్నరగంటలకు పాఠశాలభవనమున ఉపహారవిందు ఏర్పాటాయెను. రాజాబహద్దురు వేంకటరామారెడ్డిగారు పాఠశాలకార్యదర్శులు, బోధకవర్గము వారుగూడహాజరైరి. శ్రీమాన్ రంగాచార్యులు [వ్యాకరణశిరోమణి] గారి ప్రార్థనతో కార్యక్రమమారంభమయ్యెను. తరువాత ప్రధానోపాధ్యాయినిగారు డాక్టరు జోజఫ్ గారికృషిని బోధనాశక్తిని ప్రశంసించుచు విద్యార్థినులయెడ వారు జూపిన ఆదరణమునకు కృతజ్ఞతను సూచించిరి. వారు దూరస్థలాంతరమునకు మార్చబడిన కారణమున ముందరాబోవు విద్యార్థినులకు వీరికలనలాభము కలుగుట కవకాశము లేనందుకు వగవవలసియున్నదని సూచించిరి ఇందుకు డాక్టరు గారు తగువిధమున ప్రత్యుత్తరమొసంగుచు వారిభార్యపక్షమునను, వారిపక్షమునను నాటిసత్కారమునకు కృతజ్ఞతనుదెలిపిరి. రాజా బహద్దురు వేంకటరామారెడ్డిగారు పరీక్షయందుత్తీర్ణులైన వారిని అభినందించుచువారు నేర్చుకొనినదానిని తమకుటుంబ మునకేగాక ప్రజాసేవయందును వినియోగించి సార్థకపరచవలెనని ప్రబోధించిరి ప్రథమచికిత్సా పరికరములకుగాను పదియువేలయిల విరాళమునసూచనచేసిరి. కొన్నాళ్లు వార్తాపత్రికవారు ఈతరగతి ఏల చేర్పాటుచేసినందుకు సంతోషించిరి. ప్రధానోపాధ్యాయులు అతిథులకును, రాజాబహద్దురుగారికిని కృతజ్ఞతనుసూచించిరి ఉపాహారములను ఆరగించి, పానీయములను గ్రోలినతదుపరి ఫోటోపటముదీయబడెను.

బహుమాన ప్రదానము

బాలికలఉన్నత పాఠశాలలో ఈసంవత్సరము జరిగిన హైస్కూలుపరీక్షయందు అత్యుత్తమరాలుగా తేరిన పావిత్రియను విద్యార్థినికి రాజాబహద్దురు వేంకటరామారెడ్డిగారు బంగారు లోలాకులు బహుమానముగా గతశుక్రవారము నాటిసభలో ఇచ్చిరి. ఇట్లే అష్టావధానమొనర్చిన ఇందిరాదేవియను విద్యార్థినికిని బంగారు అంగుళీయకమియ్యబడెను.

యిస్తెహారు

దీనివల్ల తెల్యచేయుటేమనగా హైదరాబాదు ఆబ్ కారి బల్దాను సికిందరాబాదు వ జిల్లెమెదకుల తాలూకాలు వ మహబూబు నగర్ వ తాలూకా భోనగీర్ పట్టి బీబీపేట రాజంపేట మాల్ తుమ్మిది తాలూకా కామారెడ్డి యెల్లారెడ్డిజిల్లా నిజామాబాదు, బీదర్ బీడువ, ర్వనిని, కరీంనగరం, వ పుస్తానాబాదు, అదిలాబాదు మొదలగు జిల్లాలలో మద్రాసుసిస్టము జారిఅయియున్నది కావున యేగ్రామము యింతేజామునుఅయి తెనుద్రాసుసిస్టముకైన డయినదో ఒకవ్వళ ఆగ్రామములలో నెంబర్లు వేయకుండ గీయటము విషయమయి యెవరైన మొగుబరి చేసినట్లు అయితే మొగుబరుకు ప్రతితావా నుండి చెట్టువరకుంటకి ౧౦ రూపాయిలపరకు యెన్నిచెట్లు బిలానంబరు గీయబడినట్లు సుబూతు అవునో ఆప్రకారము యివ్వబడును. మొగుబరిచేసేవాడు దరఖాస్తు మొగుబరిలో పూరిపేరు గుంటిపేరు లేక సర్వేనంబరు వ్రాసిటప్పుడు ర్యాన మొహతెలు ముజలాకు లేక కాకమానజామిన్కు పంపవలెను. ఏదరు దరఖాస్తులో యెన్నిరోజుల నుంచి గీస్తూపున్నదో లేక గీయటము అయివుంటే యెన్నిదినములు అయినదిన రాహతుచేయవలసినది. మొగుబరి చేసేవానిపేరు రహస్యముగా ఉంచబడును. యెవ్వరికిని తెలియచేయబడదు.

(సం॥) గులాంహుసేన్ సిద్దికి.
మదద్గారునాజం ఆబ్ కారి.

సికిందరాబాదు అష్టావధానము

౧౩-౩-౩౭ (శుక్రవారము)

పయిన తెల్పిన తేది సాయంకాలమున ఈ నగరమునందు శ్రీ సరస్వతీసభయొక్క-యేర్పాటున శ్రీపరాంకుశగారి కృష్ణమూర్తి శాస్త్రిగారి గృహావరణమునందు మద్రాసు క్రిస్టియన్ కాలేజి పండితులయిన శ్రీమాన్ఛ విద్వాన్ వానప్ప శాస్త్రి బిరుదాంకితులగు విద్వాన్ దోమా వెంకటస్వామి గుప్తగారు ప్రాజ్ఞులు శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి యాజమాన్యమున అష్టావధాన మొనరించి సభ్యులనత్యంతానందమునొందించిరి. అవధానపద్యము లీక్రింద పొందుపరచుచున్నవి. అవధానాంతమున శ్రీ హైద్రాబాదు నగరాధిపతులుగారును, వకీలు యాజ్. యస్. రాఘవన్ గారును, బ్రి॥ రాజవరసింహ శాస్త్రులుగారును, బ్రి॥ అనుముల విశ్వనాథ శాస్త్రిగారును, బ్రి॥ యజ్ఞనారాయణ శర్మగారును, మ॥ ఉప్పల చంద్రశేఖర గుప్తగారును శ్రీగుప్తగారి యవధానమునుగూర్చి మిక్కిలిగా ప్రశంసించుచు గద్యరూపముగాను, పద్యరూపముగాను ఉపన్యసించిరి.

అష్టావధాన ప్రారంభము

ప్రార్థనాదికము

శ్లో॥ శ్రీమంతం రఘువంశవారిధి మణిం
కందాయ సందోహర
శ్యామంద ప్రతిభా విలాస
మతులానందాను సంధాయినం
నత్కృత్యుచ్ఛిత శేఖర
ధనుర్జ్యాటం క్రియాకారణం
కంజేహాజం మునిబృందవందిత పదం
శ్రీరామచంద్రప్రభుం॥

చ. కవనగతిం ప్రబంధములు
సారసధారసధారనుం గవి
త్వ రసము నింపి వాణి
బుధపాళి నుతింపగంగాంచి
తల్ బిరుదములంది సామ్యులెట లే
రను మన్నన గాంచినారు
మా తిరుపతి వెంకటేశకవిధీయులం
గొల్చెద నిష్టసిద్ధికిన్.

సీ. తుంగభద్రాతీర రంగస్థలం బైన
కందనోల్లాసమున కోవురంబు
శతవధాన విధానసంధానగురువులు
తిరుపతి వెంకటేశ్వరులు గురులు
అష్టావధాన శతావధానా శుకవిత్వముల్
చేయుచుండ వెలయు పనులు
ప్రకృతంబు చెన్నపుర కాలేజి కళాల
యమునకు బండితుడనైయలరువాడ.

గీ. ఎప్పుడును పెద్దలను గొల్వ
నెనయువాడ
దోమ వెంకటస్వామి
గుప్తాభిలాఖ్యుం
డగుచువాడను
బండిత ప్రభుహితుండ
మాన్యులారా!
భాషాభిమానులార!!

—అష్టావధానము—

[1] సద్యోవర్ణనము
[౧] క్రీస్తుపుట్టుక.

ఉ. పాలకు జాలి నెంతయును
బర్వనభూర్వ యశోవిశాలుడై
మేలి క్రిస్తుప్రభుత్వ మట మించును
క్రీస్తుపు పేర్నగుంచవర్
బాలకమోదనందను దర్థంగుర
మంగళ సంగతుండునై
తాళిని దేశదేశములయందు
నమోస్తు మున్నకల్పకల్

[౨] శ్రీమద్రామాయణ్.

చ. వినుముమహా క్షత్రాణులు కరంబు
మునుదబు ముదంబులం గడున్
వినుతి నందు శిరిగిన వేలకృపానిధి
యై వెలంగెడిన్
శమదమభూషితుండయు పసందుగ
నాశ్రితపాలుడైన చ
త్యవచనశీల దేవతలు వాత్సల్యమహా త్తర
తత్త్వవేత్తగన్.

[౩] నాగరక ప్రపంచమున "సినిమాల" యుపయోగము.

శా. నానా నాటక మానసాంబుజ
దినేంద్రస్థానముం జెంచిరయుం
జూపం బొందుచు ప్రపంచమున
నానా గాని యెంతేని యు
ద్యానందంబున లోకసృష్టికిని
జెల్వా లాభ మేముందునో
నానావిధ్యల వెల నేటికిని
గ్రపున్యాయంబె మేల్మిచేసెదన్.

[౪] సమస్య

"సుంద్రాతకి గాల్లువచ్చి సునసున నడిచెన్."

క. పేంద్రముగ యతడు పత్నుల
దీంద్రంబుగ ధర్మజుండు తెర్చె ననుజాలో
గంధర్వులయందున నొండొరా
సుంద్రాతకి గాల్లువచ్చి
సునసున నడిచెన్॥]

[౩] దత్తపది.

"అమర-కమర-భ్రమర-సమర" శబ్దముల నుపయోగించి భారతపర్యాయ పద్యము—

చ. భ్రమరము లజ్జనుం దెలియు
పన్నగ గప్ప రయిబుంగ నేర్పునే!
యమరంగ గాండవేయు లసురాంతకుం
గొల్చిన కీరిం గాతమిన్
గోమరలరాజు గర్వముకుం
గూర్పతనంబును గన్న గౌరవుల్
సమరము సేయంబూనిరి పసందగు
నందకుం బందపుం జెడన్.

[౬] నిషిద్ధాక్షరి- హరిహరపరతత్త్వము-

క. లోకా శ్రీశా వందా
పీఠమునకు జనులై భువిన్ జాడ్యున్ బల్
టీకా మెటింగొన్న
ప్రాకటముగ హరిహర
మయ పరతత్త్వంబున్.

(౫) వ్యస్తాక్షరి-౧౩ గళ్లలో చూడలీకృతము
యిన యక్షరములు పృచ్ఛకునిచే
నొసంగబడగా రసంస్కృతభాషా
మయ నీరవాక్యములు చెప్పబడినవి.

౬. గంటలు ౨౦ఇని సరిగా లెక్కింపబడినవి.

౭. అప్రస్తుతప్రసంగము గా నడుగబడిన ప్రశ్నలకు సమాధానములు చెప్పబడినవి.

౮. ఆశువుపురాణము-

సమస్య—"సర్వజగత్పరి పాలిత మయూఖో గ్రాతపం బింటిలో" ఇయ్యది రెండవ పాదము లో నుపయోగింపబడవలయును.

శా. అహా! ఘోరమ పత్య-వీక్షనుని దా
నైన్యోఘ పెంచెంగదా?
రోహా! సర్వజగత్పరిపాలితమయూ
ఖోగ్రాతపం బింటిలో
బాహా ర్యాంగదు కటిత్వశీల నిశ మ
న్నర్ధిక్యా ప్రియంతాపప
ప్రీహారమ్యకులం దలిర్చ జగము
లెంచెందు నానందమున్.

అవధాన మిట్లీతిగా జయప్రదముగా జరిగినది.

—

శ్రీరామజయంత్యుత్సవము

—

బాలికల ఉన్నత పాఠశాలాపత్రమున ఈ ౨౧-౩-౩౭ మంగళవారము సాయంకాలము ౪ గంటలకు మ. రా. రాశ్రీ పింగళి కోదండరామరెడ్డి. బి.ఏ.యల్.యల్.బి. గారి అధ్యక్షతక్రింద శ్రీరామజయంత్యుత్సవము జరుపబడును. వివిధ వాద్యసమ్మేళనము (Orchestra) హరికాలక్షేపము నాటకము. కవితా గానము మున్నగు నాకర్షణీయములగు విషయములతో కార్యక్రమము ఏర్పాటు చేయబడినది.

శ్రీ రాజాబహదూర్ వేంకటరామరెడ్డి ఏ. బి. ఇ. గారికి సన్మాన పత్రము

శ్రీ వారి జన్మదిన మహోత్సవ సందర్భమున (౨౦-౫-౩౬) ప్రాకృతవిద్యార్థిని సంఘము సమర్పించుకొనినది.

మహాశయా!

నేడు శుభదినము, లోకకల్యాణార్థమై మహాత్ములుదయించు దినము. మీ వంటివారలు చిరంజీవులై మాకు ఆదరణ సేయుదురు. అట్టి మా భాగ్యము ప్రతిదినము పండుగులు. నేడు మా పండుగ, మా పుత్రికలందరి కానుకలను స్వీకరించి వందులు వందనములు.

ఉదార చరితా!

విద్యాహీనమై జడమై యున్న స్త్రీలోకమును ఉద్ధరించిన మహాయశోనిధులచే స్థాపింపబడినట్టియు, మాతృభాషద్వారా యున్నతవిద్యగఱపుచుండు నిఖిలాంధ్రదేశమునకు మార్గదర్శినియై యొప్పుచున్న ఈ పాఠశాలకు కన్యకతరహాంబిక సద్విద్యల స్త్రీవిద్య ప్రోత్సహించు మీ యుదారచరితము త్యాజ్యము.

కార్యదీక్షాదక్షా!

నానాటికి మీ యుద్యోగదయచే పెరుగుచున్న పాఠశాల విద్యార్థినీ సంఖ్యచే స్థలసంకోచమనుభవించుట తప్పనిసరియగుచుండ సజ్జనుల ప్రోత్సహించి, సుఖముగా పాఠశాలకు దివ్యభవనమును కట్టించుటకై ౨౫,౦౦౦ రూ. విలువగల భూదానముచేయించి మిక్కిలి మనఃపూర్వకముగ దివ్యభవనమును గట్టింప దీక్షవహించిన దక్షులవు.

పరోపకారపారీణా!

నేడాంధ్రవనిలో తెలుగుభాష ప్రచారకార్యము ప్రత్యక్షముగనో పరోక్షముగనో మీ చేయూత నొందకుండ యుండలేదనిన అతిశయోక్తి కానేరదు. పఠనాలయములు, పాఠశాలలు, వసతిగృహములు, గ్రంథాలయములు మొదలగు సంస్థలన్నియు మీ సహాయము నపేక్షించుచున్నవి. మీ యుపకారము వెలితిలేనిది, విశ్వమువలెనిది.

పరిపాలనాధురీణా?

నగర రక్షాప్రధానపదవి బోలు, ఉన్నతస్థానములంకరించి సమాచరణ కార్యనిర్వహణము జేసి ప్రభుత్వమునలంకరించి, పూజనీయమగు రాజాబహదూర్, ఓ. బి ఇ. బిరుదమునంది యాంధ్రుల కపారకీర్తి గడించిపెట్టిన ప్రధానాంధ్రుడవు. నిన్ను గన్న యాంధ్రావని వీరమాత, నీ సోదరాంధ్రులు ధన్యులు.

మాన్యవరా!

గత ఏనిమిది సంవత్సరములనుండి ఉన్నతవిద్యాలాభమునొందిన విద్యార్థినులందఱు ఒకచో చేరితమ పాఠశాలకు తగు సహాయము జేసియు దానితాలేమింకను ఒనరుదగిన యుపకృతి జేయుదుద్దేశముతో మా ప్రాకృతవిద్యార్థినీ సంఘమేర్పడినది. తమబోటి దివ్యజీవుల జన్మదినమహోత్సవము ప్రప్రథమముగ జేయంజాలు భాగ్యము మా సంఘమునకొనగూర్చిన భగవంతునకు కృతజ్ఞతాభివందనములు. తమ జీవితచరిత్రము గ్రంథరూపమున వెలువరించి, యాంధ్రులకర్పించి ధన్యము గావలెనని ఈ సంఘముద్దేశించియున్నది ఈ పవిత్రోద్దేశము నెరవేర్పు సర్వేశుని వేడుచున్నారము.

స్త్రీవిద్యాభిమానీ!

పూర్వమువలెనే ముందును మీ స్వర్ణహస్తచ్ఛాయలో మా పాఠశాలాకన్యకలు పోషితరై, దివ్యభవనమున తమ సహజ కళలకంటెను మీ యాశోగీతికలపాడు గాతమనియు, స్త్రీవిద్యాభిమానులును, దేశహితైకపరులును ఉదారచరితులును అగు తమరు సంపూర్ణాయుష్మంతులై నూరు సంగతి ఇట్టిజన్మదినోత్సవములు నెన్నిటినో జేయగలభా

న్యాయస్థానము

విషముపెట్టినాడన్న డాక్టరుకు మరణదండన

జిన్నా నారాయణ హత్యాభియోగము

[ఉన్నతన్యాయస్థానము]

చాలకాలముగాన హైద్రాబాదు ఉన్నతన్యాయస్థాన న్యాయమూర్తులగు డాక్టర్ నాజిర్ యార్ జంగ్ బహదర్ గారి ఇజ్లాసులో విచారణ చేయబడుచుండిన జిన్నా నారాయణ హత్యాభియోగములో తీర్పు ౧౬ మార్చి ౧౯౩౬ నాడు చెప్పబడెను. న్యాయమూర్తులు జూరీయొక్క అభిప్రాయముతో ఏకీభవించి మొదటి నిందితుడగు డాక్టర్ లక్ష్మయ్యను, రెండవనిందితుడగు జిన్నా శేషవులను మరణదండన ననుభవించవలెనని విధించిరి. మూడవ నిందితుడగు జిన్నా ముత్తయ్య నిర్దోషియని జూరీ చెప్పినమాట నంగీకరించి న్యాయమూర్తుల తనిని విడుదలజేసిరి.

తీర్పు చెప్పుచు న్యాయమూర్తులు శిక్షను ఏమాత్రము గాని తగ్గించుటకు అర్హము కానంత క్రూరహత్య ఇదియనిరి.

ప్రాసిక్యూషనువారు హతుడగు జిన్నా నారాయణ మంచికి స్త్రీగల ఒక కోమటివానికి దత్తుగావచ్చి ఆతని ఆస్తికి వారసుడగుచుండెననియు, ఆ కోమటికిని రెండవ, మూడవ ముద్దాయీలకును బంధుత్వము గలదనియు చెప్పిరి. ఈ రెండవ మూడవ ముద్దాయీలు హోమియోపతీ వైద్యుడగు డాక్టర్ లక్ష్మయ్యతో జిన్నా నారాయణను గుప్తముగ చంపుటకై కుట్రచేసిరనియు, అందుకుగాను ఆ డాక్టరుకు రూ. ౫,౦౦౦లు నిచ్చునట్లు ఒప్పుకొనిరనియు ప్రాసెక్యూషనులో చెప్పబడెను జిన్నా నారాయణ ఏదోరోగమువలన అస్వస్థుడై మందుకుగాను డాక్టర్ లక్ష్మయ్యకడకు పోగా, పై ప్రకారము లక్ష్మయ్య అతనికి స్ట్రిక్నైను అను విషము పెట్టెను. అందుచే జిన్నా నారాయణ మరణించెను. నిందితులు నిర్దోషులమని వాదించిరి.

నాజిర్ యార్ జంగ్ బహదర్ గారు జూరీ యొక్క అభిప్రాయమును కోరుటకుముందుగా వారలకు అభియోగమునందలి ముఖ్యాంశముల నన్నింటిని సంగ్రహముగ వినిపించిరి. ౧౯ మే హర్ ౧౩౪౫. నాటి సాయంకాలము అయిదు-అయిదున్నర గంటలకు జిన్నా నారాయణయను హైద్రాబాదు వాస్తవ్యుడగు ధనికుడైన కోమటి దూద్‌బావులిలోనుండు హోమియోపతి వైద్యుడగు డాక్టర్ లక్ష్మయ్యగారి చికిత్సాశాలకుపోయి, అక్కడనే స్పృహతప్పపడిపోయెను. డాక్టర్ రాజయ్య, వ్యాఘ్రేశ్వరులు వచ్చి చికిత్స చేసిరికాని నారాయణ సాయంకాలము ౮ గంటలకే మరణించెను. శవము మరునాడు రసాయనిక పరీక్షాధికారివద్దకు పరీక్షకై పంపగా అక్కడ స్ట్రిక్నైనుఅను విషము పెట్టబడినట్లు తీర్మానించబడెను. అభియోగవిశేషములను వేనినిమూచినను, ఇది ఆత్మహత్య అనుకొనుటకు అవకాశమేలేదని న్యాయమూర్తులు సూచించిరి. కావుటి నిందితులు హత్యచేసినట్లైనా అను విషయమునే జూరీవారు నిర్ణయించవలెననిరి. ప్రాసెక్యూషనువారు లక్ష్మయ్య స్ట్రిక్నైనును యిచ్చినారని చెప్పియుండుటచే అదిహత్యయే యగుచున్నది. రెండవవారు మూడవవారు ఆస్తికొరకై జిన్నా నారాయణను చంపించిరని చెప్పబడినది నారాయణను చంపినందుకు డాక్టరులకొక్కమ్మునకు రూ, ౫,౦౦౦ లొసగునట్లుగా ఏర్పాటు చేసికొనబడినది అప్రూవరు చెప్పినసాక్ష్యము నంగీకరించుచో నిందితులను వదలిపెట్టవలసి యుండును కాని వైద్యపరీక్షవల్ల వచ్చినసాక్ష్యమంతయు విషము పెట్టుటచే చావుకలిగినట్లు రుజువు చేయుచున్నది. అప్రూవరు దీనికథను చెప్పినాడు.

ఈప్రకారము అభియోగమును వివరించి న్యాయమూర్తులు జూరీలను వారల అభిప్రాయము తెల్పుకొనివచ్చి చెప్పవలసినదనిరి. జూరీలు గదిలోనికిపోయి ఆలోచించుకొనివచ్చి ఏకగ్రీవముగా డాక్టర్ లక్ష్మయ్య, జిన్నా శేషవులు దోషులనియు, జిన్నా ముత్తయ్య నిర్దోషియనియు చెప్పిరి. న్యాయమూర్తులు అందుపై మొదటి ఇద్దరుకికి మరణదండన విధించి. తక్కినవారి నివిడుదలచేసిరి.

ఇప్పుడా అభియోగము ధ్రువపరచుటకైడు డివిజనల్ బెంచికి పంపబడినది.

గ్యము మాకొసంగి భగవంతుని వేడుచున్నారము.

ప్రాకృతవిద్యార్థినీ సంఘము ౨౦-౫-౩౬ } ఇట్లు విన్నవించు ప్రాకృతవిద్యార్థినీ సంఘ సభ్యురాండ్రము.

శ్రీ రాజాబహదూర్ వేంకటరామారెడ్డి గారి జన్మదినమహోత్సవ సందర్భమున జరుపబడినది.

సీ॥ మన పాఠశాలకు మానితాధ్యక్షుడై
పోషించుచున్నట్టి పుణ్యుడితడె
బహుమతులెన్నియో బాలికలకొసంగి
మక్కువజూపిన మహితుడితడె
నగరాంతరీయుల వసుపగాకుభక్షైన
వసతి నేర్పరచిన వర్యుడితడె
శతనాలయప్రీతి భవననిర్మితిజేయ
శ్రద్ధవహించిన సరసుడితడె
గీ॥ ఇట్టిధార్మికోత్సాహ నింకొందుగలుగు
రాజబహదూరు వేంకటరామరెడ్డి
గారికిల్ భక్తితో, మాదు కొంత్తలర
పాఠశాలవారి నిడుదు ప్రణతితతులు.
కంటి వేంకటరమణమ్మ.

ఆంధ్రదేశగ్రంథాలయసంఘసమావేశము

హైద్రాబాదుసంఘమునకు మాడపాటి హనుమంతరావుగారి కార్యదర్శిత్వ నిర్ణయము

కార్యనిర్వాహకులు

౧౫-౩-౧౯౩౬ నాడు శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అగ్రాసనాధిపత్యముక్రింద పైసమావేశము జరిగెను. ముందుసంవత్సరమునకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షులుగను, ౬ గురు ఉపాధ్యక్షులును, ౫ గురు సహాయకార్యదర్శులును, ఒక కార్యదర్శియు, గురుజిల్లా కార్యదర్శులును గల ఒక కార్యనిర్వాహకవర్గ మెన్నుకొనబడెను. అయ్యంకి వెంకటరమణయ్య గారు కార్యదర్శి, మాడపాటి హనుమంతరావుగారు "జిల్లాసంఘ" కార్యదర్శులలో హైద్రాబాదు సంఘకార్యదర్శిగ నెన్నుకొనబడిరి

ఆదాయవ్యయముల అంచనా

ఇందులో ఆంధ్రదేశములో పావనప్రచారమునకై రూ. ౭౦౦ లను, పశ్చిమగోదావరి జిల్లాలో ప్రత్యేకప్రచారమునకై గాను రూ. ౩౦౦లను ఖర్చుపెట్టుటకు అంగీకరించబడెను. మొత్తము సంవత్సరపు ఖర్చు రూ. ౨,౫౦౦ లు అంచనా వేయబడెను.

వసూళ్లు

ఈఖర్చుకుగాను రేపువచ్చు సంవత్సరాదినాడు యింటింటికిపోయి చందాలువసూలుచేసి ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి పేరిట బెజవాడకు పంపవలెనని తీర్మానించబడినది కార్యనిర్వహణకవసరమగు ద్రవ్యమువసూలు చేయుటకు ఒక ఉపసంఘ మేర్పాటు చేయబడెను. ఒ సంవత్సరాదినాడు "ఆంధ్రోద్యమదివసము" ను గ్రంథాలయములు జరుపవలెనని నిశ్చయించబడెనుమరిఏడు ఉపసంఘములు ఏర్పాటు చేయబడెను

ముస్తఫా కమాల్ తుర్కీ నియంత

౧౧ వ పేజి తరువాయి

లు వీరికెల్లరకు ప్రతికూలించి, రష్యాతో పరస్పర స్నేహసంబంధ్యములు కలిగియుండుట వారిముందు అలవంచుటయు, ఇస్లాముకు తుర్కీని కేంద్రీకరించుట ప్రాంతీకట్టుదిట్టములతో మరొకచిక్కుటనియు వచించెను. అంటియగాక, పరిపాలనా పరిస్థితులనుబట్టియు, ప్రపంచవైఖరిని జూచియు, రాజకీయ క్లిష్టతరణను విచారించియు, తుర్కీ రింకను బాల్యావస్థలో నేగల దనువిషయము కమాలునకు గోచరింపకపోలేదు. ఆట్టితరి లౌకికరాజకీయ పరిపాలనానుభవము కలవినాయకుడైన రాజ్యాంగ నిర్వహణము వకు మాత్రమే నియమింపబడవలయునని వచించెను. నియంత అధిపత్యముక్రింద ప్రజాపరిపాలనా తీవ్రమైన పెల్లరచే యామోదింపబడెను. నాయకునికి సర్వాధికారములు ప్రసాదింపబడెను. తనమన ధనములను మనఃపూర్వకముగ జన్మమాతకై ధారపోసిన కార్యశూరుడును ప్రజాసేవ హితాభిలాషయు, కార్యదీక్ష యుక్తసాహసికుల ముస్తఫా కెమాలు, టర్కీని యవిరతిగా నియమింపబడెను. అట్టితరి అతనివయస్సు ౪౨ సంవత్సరములు. నాయకునికి ప్రజావిశ్వాసము మెండయ్యెను.

ప్రపంచ సంగ్రామానంతరము, సర్వాధికారముగలిగి బయలుదేరిన నాయకులలో నీతడొకడు. దేశములో గావించిన పరిమార్పుల యుదహరణము రష్యా సోవ్యటులో తప్ప మరేదేశ పరిపాలనమునందు కానవచ్చుట కష్టము. తుర్కీ బల్కాని ప్రాంతములను, ఆఫ్రికాయందలి ప్రదేశములను, అరేబియాయందలి ఆశ్రమములను గోలుపోవుటచే కీడులో మేలన్నట్లు, తుర్కీ కి తుర్కీయందే యభిమాన మెక్కుడయ్యెను. దేశీయులకు దేశభక్తియే ప్రధానమని బోధపడెను. సంఘీభావతత్వము సు బోధ మయ్యెను. ఇట్టి యూహాపోహలుగల దేశీయులు లభించుటచేతనే కమాలు యాడినదియాట సాడినది పాట యయ్యెను. లేకపోయినఒకరు తూర్పంటె మరొకరు పడమరంటె ఏదియుద్యమ వృత్తిమైనను పుష్పించి ప్రతిఫలించునా! నేడొక తుర్కీయువకుడు "నేనొక తుర్కీని శిలము కృషి, నాపరమావిధులు బలహీనులను, ఆజ్ఞానుల రక్షణము నావిధి. అర్హులను గౌరవింతును దేశభక్తుడనుగూడ, జీవితమునందు వ్యక్తిత్వము ను నిలబెట్టుకొందును. నాప్రాణముల తుర్కీకై ధారబోయుదును" అని ప్రమాణముగా వించుట దేశభక్తబీజ మంకురించుట కమాలు కృషిఫలమేగదా!

౧౯౨౪లో దేశద్రోహులకు పొటకులు చెప్పబడెను. ౧౯౨౫లో మతవాద వివాదములన్నియు రూపుమాపబడెను. ౧౯౨౬లో సోలుస్ అర్థిక శాసనము, మార్చిలో [illegible] శాసనము [illegible] లోనికివచ్చెను. జర్మనీవ్యాపారపద్ధతులపై నాదాగమిదియుక [illegible] లమలులో రికి వచ్చెను. ౧౯౨౭లో టర్కీ నదిత్రయముడు మతమును [illegible] ముగించెను. ముఖవస్త్రము ౧౯౨౮లో నెత్తిమీద టోపి ధరింపవలెనని శాసనమేర్పడెను. పర్దా (గోషా)పద్ధతి అంతరించుగ దేశమునందు. ఇంక పురుషులు, బాలికలు కలిసి పాఠశాలలలో చదువుటకు మొదలిడిరి. రాత్రినోద్యోగములు కల్పింపబడెను. ౧౯౩౦లో స్త్రీలు కూడ రాజకీయములందధికార్యము వహించవచ్చునని యధికారమివ్వబడెను. అరబీలిపి పద్ధతిని మార్చి రోమను వ్రాతపద్ధతి యవలంబింపబడెను. అదియొక విచిత్రమైన దృశ్యము. విద్యావంతులసంఖ్య నూటికి ౫౦ వరకు హెచ్చయ్యెను. యూరోపు నాట్యగాన విద్యాభ్యాసము విద్యాప్రణాళికలో చేర్చబడెను. ఈనాంఘికమార్పువలన కమాలు పరిపాలనలో త్వరితగతి పొందయ్యెను. సాంసారిక జీవితపద్ధతులు మారెను. గృహవాతావరణము మారెను. ముస్తఫా కమాలుయింటిలోనే అలవడి జరిగెనని ఆర్మ్‌స్ట్రాంగ్ పండితుడు వ్రాయుచున్నాడు. కొంత ఊయుము పెరుగు లారంభించినను, పడగ చూపి గురిసినను, భూకంపమైనను చేపట్టినది చేసితీరవలయునని నిశ్చయించియుండు, తాత్కాలిక యుక్తియుక్తులకు వెరచునా! చివరకు ప్రపంచమంతయు సిర్వహించి, గద్దిచక్కబెట్టి ప్రశంసనీయుడై, ఆదర్శప్రాయుడై కృతార్థుడయ్యెనని వేరుగా వ్రాయవలయునా?

౧౯౩౧లో కెమాలు తుర్కీసాంస్కృతి, అర్థికపద్ధతుల యెడల శ్రద్ధవహించెను. దరిద్రదేవత తుర్కీలో తాండవమాడుచుండెను. కారణములు, యుద్ధములు, ప్రాచీన నిబంధనలు, నిరుద్యోగము, వ్యాపారపద్ధతులు తెలియకుండుట ఇట్టివిషయముల చక్కబెట్టి, వ్యాపార వ్యవసాయ నూతనపద్ధతుల దేశీయులకు నుద్బోధింప [illegible] ప్రారంభించెను. [illegible] వ్యవసాయ కళాశాలలు, బ్యాంకులు ఏర్పడెను. ప్రత్తి, పొగాకు, కాయల కర్మాగారములు విప్పబడెను. నూతన యినుపదారుల నిర్మాణమారంభమాయెను. రాజబాట లేర్పడెను. కొంతవరకు దేశీయుల ఆర్థికదుస్థితినుండి తప్పి, సంతృప్తిని బడసిరి.

అయితే [illegible] యునవర్ణింపబడిన క్లిష్టసమయములందు కెమాలు అత్యంత దూరదృష్టి, సాహసము, జాగరూకత యొంతయు అవలంబించియుండుట దేశీయుల మనంబుల నాకర్షించి దేశాభివృద్ధికై పాటుపడ టకుపరమాత్ముడే యట్టిగుణముల ప్రసాదించి యుండెనో [illegible] పాటింపక చిట్టచివరలలోనో, కారంబులలోనో, రాత్రులందు నిట్టనియమములు [illegible] వినివ నాట్యరంగములందు పాల్గొనుటయే నాగరికాభివృద్ధియని తలంచుడు. నియంతృత్వ యుగమున దేశసేనాసక్తి ఉద్భవించుట సామాన్యము. చివరకెవరైన చీమ చిటుక్కుమన్నంతలో దేశములో నింతటిమార్పుగలిగించిన, ఆతడు ముస్తఫా కెమాలుయనియే భావించవలయును. శక్తిసామర్థ్యములు కలిగియుండుటవలన కవార్యముగల యతనికెమాల్ నామమేయతని ప్రభావవిశేషమును కీర్తిఖ్యాతులను జాటుచున్నది.

మహిరాబాద

శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవము

మహిరాబాద నీళ్లఖజాన సమీపమందుండే దేవాలయంలో శ్రీవారి ఉత్సవం గతసంవత్సరములకంటె మిక్కలి ఆశయము [illegible] వైభవముగ చైత్ర శు॥ ౯ మంగళవారం ఉదయం కల్యాణమహోత్సవము, రాత్రి ౯ గంటలనుండి సీతాకల్యాణము నాటకము, బుధవారం రాత్రికి భజన, గురువారం రాత్రికి మారుతీమండలి వారిచే హరికథ, శుక్రవారం రాత్రికి మందిరమువారిచే భజన, శనివారం రాత్రికి సికింద్రాబాద్ భజన సమాజమువారిచే భజన, ఆదివారంమధ్యాహ్నము ౨ గం॥ నుండి హనుమంతసేవ, సోమవారం రాత్రికి రథోత్సవము, చైత్ర బ॥ ౧ మంగళవారం ఉదయం చక్రస్నానం, రాత్రికి డోలోత్సవం, చైత్ర బ॥ ౨ బుధవారం రాత్రికి శృంగార డోలోత్సవము జరుగును. అందరును రాగోరుచున్నాను.

సన్నిధి రామయ్య
పూజారి

శ్రీమద్రామాయణ కాలక్షేపము

ఈ భాగ్యనగరమందలి ఆంధ్రబ్యాంకు యుండు సదనమున సరస్వతీబాయిగారియింటిలో కర్నూలు నివాసులగు మహారాజశ్రీ అభినవ [illegible] బిరుదాంకిత పండిత యస్ వాదిరాజరావు బి ఏ గారు యాదిగువ తేటపరచిన తేదులలో "శ్రీమద్రామాయణము" సంపూర్తిగా కన్నడభాషలో హరికథరూపకముగా చెప్పుచున్నారు. అందరును రావచ్చును. స్త్రీలకు ప్రత్యేకస్థలము.

ప్రతిరోజు సాయంకాలము ౫ గంటలకు ప్రారంభము

అది—ఇది—అన్ని

నిజాం [illegible] నుండి విడుదలుగడించి ఉద్యోగములంటకమే జీవితముఖ్యోద్దేశము కాదని [illegible] కులవృత్తి ననుసరించవలెనియున్న [illegible] విద్యా విహీనుల [illegible] ప్రసాద [illegible] ములన్నియు చెప్పడు [illegible] మనదేశమునందు దేశాభివృద్ధి యెట్లు జరుగును?

ఆహా! [illegible] పుష్పములంట, వ్యాసులేనలంటే, [illegible] ఇంగ్లాండు నూటుయాటుక [illegible] మంత్రివరకు? గంగలో మునిగిన [illegible] తెనాలిరామలింగనికథ మ ళ్ళ చెప్పుచున్నట్లు [illegible] కనిపట్టేది.

కార్యక్రమము

మంగళవారము 31-3-36 శ్రీరామనవమి శ్రీరామజననం శుక్రవారము సీతాకల్యాణము సోమవారము కైకేయి రాముని వనవాసము గురువారము చిత్రకూటగమనము, ఆదివారము పాదుకాపట్టాభిషేకము మంగళవారము సీతాపహరణము శుక్రవారము సుగ్రీవ పట్టాభిషేకము ఆదివారము ఆంజనేయ ప్రదానము గురువారము విభీషణ పట్టాభిషేకము ఆదివారము సులోచన గురువారము లక్ష్మణశక్తి శుక్రవారము 4-5-36 శ్రీరామ పట్టాభిషేక మంగళం

ఇట్లు విన్నవించు
రాజా పండిత గిరిరావు
గాంధీజీ రంగారావు
ముక్తల నరసింహారావు

ఆంధ్రమాసము

[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam's Dominions

వర్తకులకు
నిజాం రాష్ట్రము నందలి జిల్లాలలోని అంధ్రులలో మీవర్తక వృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 10.	Monday 30—3—1936	No. 88

ముస్తఫా కమాల్ తురకీ నియంత

కొండపాక కనకయ్యగారు


ప్రపంచచరిత్రమునందు గాఢనిద్రావస్థలో నున్న తురకీదేశమును మేల్కొలిపి, తురకీ మాతనలంకరించిన ప్రియపుత్రుడు ముస్తఫాకమాల్. ఘోరసంగ్రామమునందు తురకీ చెల్లచెదరైయుండెను. అట్టి తురకీ ప్రపంచమందలియొక్క అసామాన్యమగు వ్యక్తిత్వము గలవా[illegible] యుద్ధానంతర స్వభావమును[illegible] ఫ్రాన్సు, బ్రిటను, అమెరికాల స్వార్థపరత్వము [illegible] తురకీయొక్క నిష్ఫలమనోరథము, తురకీలను [illegible] పనికిమాలినవారిగాజేసెను. ఆరేబియా [illegible] కల్పింపబడెను. [illegible] ఆధిపత్యములోనికి వచ్చియుండెను. [illegible] చుండెను. [illegible] జార్జి [illegible] హస్తగతులవ [illegible] హొందగలిగిరి. తూర్పునకున్న త్రేస్ లభించెను. [illegible] ప్రాంతేము [illegible] అనుమానియాలు [illegible] గ్రీకులచేతపొందగలిగిరి. [illegible] తురకీ స్వాతంత్ర్యము [illegible] స్వేచ్ఛా [illegible] లందు స్వాతంత్ర్యమునిలబెట్టుకొని అభివృద్ధి పొందుడని శాసింపబడెను. తురకీ అసహాయమును [illegible] తురకీ [illegible] యును హొందినను తురకీ మాతమానసశక్తి యం [illegible] ముస్తఫాకమాలు.

జంపేవసుల్తాను అబ్దుల్ హమీదు సింహాసనమలంకరించిన నాలుగుసంవత్సరములతర్వాత ౧౮౮౦ లో సాలొనికాలో జన్మించెను. నే[illegible] ఇతడు తురకీ రాష్ట్రీయుడుకాడు. డివేలేరు అమెరికాలోనివాని హిట్లరు ఆస్ట్రియావాని పక్కనడిస్కీ లో [illegible] డు స్టాలిన్ జార్జియన్ ప్రాంతీయుడు. అట్లే ముస్తఫా కమాలుసైతము అన్యరాష్ట్రీయుడు అయినను తురకీమాతయతని నాదరించుటచే, ఆతడు తురకీ సేనాజంబి యుద్ధరించెను. అతడు కేవలము తురకీమ వసము కలిగియుండెను. మొదట అతడు యొకసైనిక పాఠశాలలో విద్య నభ్యసించెను. ౧౯౦౫ లో [illegible] ౧౯౦౮ లో [illegible] కాని అన్వగీ పాషాయొక్క కృష్టపనివిధములచే ఇతడు కొంతకాలము అజ్ఞాతవాసియై సంచరించెను. అప్పటినుండి అసంఖ్యాకములగు యుద్ధములలో [illegible] ౧౯౧౧ ౧౯౧౨ లో [illegible] [illegible] యుద్ధమునందు [illegible] ఆడ్రియానోపుల్ పట్టణమును గాగకొనినప్పుడితడు సైన్యాధిపతిగనుండెను. ఘోరసంగ్రామము నందు(Great war) ప్రత్యేక పరాక్రమముగ జూపించియుండెను. గొప్ప [illegible] యుద్ధభూమికి [illegible] తురకీమాత [illegible] [illegible] పూర్ణ [illegible] లో గ్రీకులు సముద్రమునుండి ఫిర్యాదు [illegible] ప్రాంతములందొక విషయమై సాహసము సలుపజాల [illegible] సుల్తాను ముస్తఫానుయుద్ధభూమి కంపెను. యుద్ధభూమికరుదెంచి ముస్తఫా కమాలు సుల్తాను శాసనమునువ్యతిరేకించి, దేశీయులకు స్వాతంత్ర్యము లభించువరకు గ్రీకులదండయాత్రనిలచియుండుట సహజమని ప్రాపింపెను.

ఒక సుల్తానేగాదు ప్రపంచనాయకులందరు వరవిని వ్యతిరేకముగ నిలచియుండిరి. తురకీలుసైతము స్వార్థపరులే, అహంకారమును తోడ్పడెను. ఇంకొ జేసొరియుండుట యొక్క విశేషము గ్రీసు పట్టరాని ఆగ్రహముచే పరవశులైయుండిరి. తురకీ స్వతంత్ర మయ్యె ప్రదేశము లందు జరగబోవు యుద్ధమునకై జనులను ప్రతికొల్పుటకు కమాల్ అనాటోలియా గ్రామగ్రామమునకు తిరిగి యుపన్యసించెను. అంగోరను కేంద్రీకరించెను. ఒక సాధారణ తురకీ జాతివారలను సత్కరించెను. ప్రతి స్వాతంత్ర్యము [illegible] అంగోరయందలి [illegible] సర్వయుద్ధసమువల గొనిపోవడి ప్రవేశించిరి. మొట్టమొదట తురకీల కపజయము కలిగినను సముద్రమునుండి జారిపోయినను, స్వదేశీయులు కొందరు తిరుగుబాటొనర్చినను, కమాలు సిద్ధుడై శత్రువులెదుర్కొనెను. గ్రీసులో నెటు తిరుగుబాటు, అంతఃకలహములు ప్రారంభమయ్యెను. [illegible] వేల గ్రీసులు [illegible] వేల తురకీలను కనుకట్టుకొనుచుండిరి. తురకీలు జరిగిజరిగి, సకారియా నదీతీరమున సమావేశించిరి. పదునాలుగు దినములు యుద్ధము జరిగెను. గ్రీసులు సంధిప్రయత్నములు సలుపుచుండిరి. ఫ్రాన్సు అంతకుముందే సంధిచేసికొనెను. యుద్ధము విజయముతో బాగ్దియా [illegible] ఈయుద్ధముతోనే తురకీయుల కష్టము అంతమొందియుండును.

తదనంతరము ఆంగ్లేయులుసైతము రాజీప్రయత్నము చేసియుండిరి. ఇది సామాన్యమైనవిషయముగాదు. నాలుగునెలలవరకు అప్పటికి పాషాతో లార్డుకర్జనుయొక్క ప్రయత్నములు జరిగినను ఆంగ్లేయుల కించుకతావు లభించుట దుర్లభమయ్యెను. చివరకు ౧౯౨౩ లో లాసేను సంధిజరిగెను. అనాటోలియా, కాన్స్టాంటినోపులు థ్రేసులు తురకీల ఆధిపత్య మంగీకరించబడెను. తురకీలో అల్పసంఖ్యాకులబడి సంవాదించిన కష్టాంత స్వాతంత్ర్యమును ఆంగ్లేయులు గోలుపోయిరి. పశ్చిమ అనాటోలియాలోనుండు ౧౦ లక్షల గ్రీకులకు దేశముపదలి స్వదేశమునకు బోవలయునను ఆజ్ఞ విధింపబడెను. వేయేల, చరిత్రయందొక్కసారి విశమిత్య స్థాపనతరణ [illegible] తురకీ పారతంత్ర్యమునుండి విముక్తిజెందెను. కాని ముందెట్టి రాజకీయ పద్ధతి నవలంబించవలయునను ప్రశ్న చర్చనీయమైయుండెను. రష్యాప్రభుత్వశాసనములు, పాశ్చాత్య నాపద్ధతి రాజకీయవైఖరి తురకీ కెంతయు తగియుండునని యొకనాయకు [illegible] ప్రాయపడియుండెనట. సూతన ఇస్లాము కేంద్రముగాజేయుట యుక్తమని మరియొకరు అభిప్రాయమును వెలిబుచ్చిరి. ఆంగ్లేయ పరిపాలనావిధాన మెంతయు శ్రేయస్కరమని కొందరు తలంచియుండిరి. కమా

౧౨ వ పేజీ చూడుడు



చతుర్థాంధ్ర మహాసభ అహ్వాన సంఘ కార్యకర్తలు

కరీంనగరము జిల్లా అవ్వలు తాలూకాదారుగారు



(సిరిసిల్ల అంధ్రమహాసభలో తీసికొనబడిన ఛాయాపటము)

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.